




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 314 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సింగరేణి ఉన్నతి కోసం కృషి చేసేవాళ్లకే ప్రాధాన్యం



# రేషన్‌కార్డులు ఇవ్వండి

కోడ్ లేని జిల్లాల్లో అర్హులకు వెంటనే రేషన్ కార్డులు జారీ చేయండి
ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాక అన్ని జిల్లాల్లో..
అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
కొత్త కార్డుల డిజైన్లను పరిశీలించిన సీఎం
ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి ఆదేశం








**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో అర్హులైన వారందరికీ వెంటనే రేషన్‌కార్డులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అ?ధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పౌరసరఫరాల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో వచ్చిన అర్జీలు, కులగణనతోపాటు

## తెలంగాణలో కొత్త ఠాణాలకు

# గ్రీన్ సిగ్నల్

ఏర్పాటుకు ఓకే చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం
ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు
కొత్త స్టేషన్లతో పాటు అప్ గ్రేడేషన్లు కూడా!
2012 బ్యాచ్ ఎస్‌ఐల పదోన్నతుల సమస్యకు పరిష్కారం




# సాగు నీరుపై రేవంత్ సమీక్ష

## వేసవి మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని



# ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. దీని వల్ల ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మహిళలు మక్కువ చూపుతున్నారు. అదీకాక.. మహిళ ఉచిత ప్రయాణ పథకం వల్ల ప్రభుత్వానికి భారీగా నగదు వస్తుందంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.అదే విధంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్‌ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు–





## పెద్దగట్టుకు పోటెత్తిన

# భక్త జనం

6 లక్షల మందికిపైగా వచ్చారని అంచనా
నైవేద్యం, జీవాల బలితో తల్లులకు మొక్కు
స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్



**సూర్యాపేట/హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. సోమవారం జాతర పరిసర ప్రాంతాలన్నీ జనంతో కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి మాఘ పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టెను తీసుకుని పెద్దగట్టుకు చేర్చారు. ఆ ఘట్టంతో జాతర


## వస్త్ర ఎగుమతులను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే

# మా లక్ష్యం

## ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ ):**

ప్రపంచంలో టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆదివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్- 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. 2030 నాటికి వస్త్ర ఎగుమతలను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మోదీ స్పష్టం చేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2030 కంటే ముందు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు %--%భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి వస్త్ర ఎగుమతులను ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుంచి



# కొత్త సీఈసీగా జ్ఞానేశ్‌కుమార్

ప్రధాని మోదీ, రాహుల్‌గాంధీ, అమిత్‌షాతోకూడిన ఉన్నతస్థాయి కమిటీ ఎంపిక.. రాష్ట్రపతికి సిఫారసు
నూతన చట్టం ప్రకారం తొలి సీఈసీ నియామకమిదే
ఆ చట్టంపై సుప్రీం తీర్పు వచ్చేదాకా ప్రక్రియను నిలిపివేయాలన్న కాంగ్రెస్
ఈ భేటీనే జరిపి ఉండకూడదన్న రాహుల్
జ్ఞానేశ్ స్థానంలో ఈసీగా వివేక్ జోషి



# తెలంగాణలో కొత్త ఠాణాలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):
శాంతి భద్రతల పరిరక్షణతోపాటు ప్రజా సమస్యలను మరింత సత్వరంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో కొత్తగా సబ్ డివిజన్లు, సర్కిళ్లు, పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త పోలీస్ స్టేషన్ లతోపాటు ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిన దానికనుగుణంగా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరగకపోవడం వల్ల జిల్లా కేంద్రాల్లో పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టరేట్ల వద్ద బందోబస్తు నిర్వహణతోపాటు ఇతర కార్యక్రమాల వల్ల పని ఒత్తిడి బాగా పెరిగి పోయింది.

జిల్లా వారీగా ప్రణాళికలు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అవసరమున్న ప్రతి చోటా కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటుతోపాటు ట్రాఫిక్ మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించడంతో పోలీసు ఉన్నతాధికారులు జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడ పోలీస్ స్టేషన్ కొత్తగా ఏర్పాటు చేయాలి, ఎంత సిబ్బంది ఉండాలి, గతంలో ఏ సర్కిల్ పరిధిలో, సబ్ డివిజన్ పరిధిలో ఉంది అనే అంశాలను నివేదిక రూపంలో తయారు చేసి అందించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో జిల్లాల యూనిట్ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు పంపిస్తున్నారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుతోపాటు 79 పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకోవడంతో 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ ల పదోన్నతి సమస్యకు పరిష్కారం లభించనుంది. 317 జీవో వల్ల నష్టపోయిన ఎస్ఐలు ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల పదోన్నతి పొందనున్నారు.

రామగుండం కమిషనరేట్ పరిధిలో
రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను ఈ కేటగిరీ నుండి డీ కేటగిరీకి, ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను ఎఫ్ కేటగిరీ నుండి ఈ కేటగిరీకి, సీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఈ కేటగిరి నుండి డి కేటగిరీకి, మంచిర్యాల పోలీస్ స్టేషన్ డి కేటగిరీ నుండి బి కేటగిరీకి అప్‌గ్రేడ్ చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించారు. పెద్దపల్లి రూరల్, పెద్దపల్లి ట్రాఫిక్, పెద్దపల్లి మహిళా, గోదావరిఖని మహిళ, ఎలిగేడు, మంచిర్యాల రెండో పోలీస్ స్టేషన్ లు కొత్తగా ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు.

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో%ా
%నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో కొత్తగా ముప్రా, సలూర, బోధన్ ట్రాఫిక్, ఆర్మూర్ ట్రాఫిక్, దొంకేశ్వర్, ఆలూర్, నందిపేట సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నిజామాబాద్ వన్ టౌన్, నిజామాబాద్ టు టౌన్, నిజామాబాద్ త్రీ టౌన్, నిజామాబాద్ ఫోర్, నిజామాబాద్ ఫైవ్ టౌన్, నిజామాబాద్ సిక్స్ టౌన్, రూరల్, నవీపేట, మల్కూర్, డిచ్పల్లి, జక్రాన్ పల్లి, ఇందల్వాయి, ఆర్మూర్, నందిపేట, నిజామాబాద్ మహిళా, బోధన్ టౌన్, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని నివేదికలు పంపించారు.

కరీంనగర్ కమిషనరేట్‌లో%ా
%కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ వన్ టౌన్, ఎల్ఎండి, మానకొండూర్ పోలీస్ స్టేషన్ల ను అప్ గ్రేడ్ చేయాలని అందుకు తగిన సిబ్బందిని కేటాయించాలని నివేదికలు ఉన్నతాధికారులకు పంపించారు.

సిద్దిపేట కమిషనరేట్ లో
సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో గజ్వేల్ రూరల్, గజ్వేల్ ట్రాఫిక్, పోలీస్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేయాలని సిద్దిపేట వన్ టౌన్, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని నివేదికలు అందజేశారు.

ఖమ్మం కమిషనరేట్ లో
ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని మధిర సబ్ డివిజన్, ఖమ్మం ట్రాఫిక్ 2, సబ్ లేడు, ఎం.వి పాలెం పోలీస్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు ఖానాపురం, రఘునంద పాలెం, ముదిగొండ, కుసుమంచి, నేలకొండపల్లి, కామేపల్లి, వైరా, కొంజేర్ల, ఎంకూరు, విఎం బంజర్, వేంసూర్, కల్లూర్, తల్లెడ, మదిర టౌన్, మధిర రూరల్, బోనకల్, చింతకాని, ఖమ్మం టూ టౌన్, తిరుమలాయపాలెం, ఎర్రుపాలెం, సత్తుపల్లి, ఖమ్మం రూరల్, ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వానికి నివేదికలు పంపించారు.

ఆసిఫాబాద్ జిల్లాలో..
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్ యు సర్కిల్, కాగజ్ నగర్ టౌన్ ట్రాఫిక్, ఆసిఫాబాద్ టౌన్ ట్రాఫిక్, ఆసిఫాబాద్ మహిళా పోలీస్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేయడంతోపాటు వాంకిడి పోలీస్ స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని నివేదికలు సమర్పించారు.

భూపాలపల్లి జిల్లాలో%ా
%భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో నూతనంగా ట్రాఫిక్ భూపాలపల్లి, భూపాలపల్లి మహిళ, ఘన్పూర్ సర్కిల్ కొత్త పలుగూరి పోలీస్ స్టేషన్ల ను ఏర్పాటు చేయడంతో పాటు కాళేశ్వరం, ఘన్పూర్, రేగొండ పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.

ములుగు జిల్లాలో
ములుగు జిల్లాలో ములుగురు ట్రాఫిక్, అలుబాక, మేడారం పోలీస్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు ములుగు, వెంకటాపూర్, పసరా, ఎస్ ఎస్ తాడువాయి, మంగపేట, కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని నివేదికలను ఉన్నతాధికారులకు పంపించారు.

ఆదిలాబాద్ జిల్లాలో..
ఆదిలాబాద్ జిల్లాలో బోత్ సబ్ డివిజన్ నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు మావుళ, ఉట్నూరు పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని నివేదికలు పంపించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో..
సిరిసిల్ల రాజన్న జిల్లాలో సిరిసిల్ల ట్రాఫిక్, వేములవాడ ట్రాఫిక్, సిరిసిల్ల మహిళా పోలీస్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేయాలని ఇల్లంత కుంట, వేములవాడ, తంగళ్ళ పల్లి పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ కోసం నివేదికలు పంపించారు.

జగిత్యాల జిల్లాలో..
జగిత్యాల జిల్లాలో భీమారం, ఎండపల్లి పోలీస్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేయడంతో పాటు జగిత్యాల రూరల్, మల్యాల, మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల టౌన్, రాయికల్, ధర్మపురి పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ కోసం నివేదికలు పంపించారు.

మెదక్ జిల్లాలో..
మెదక్ జిల్లాలో మైసాయిపేట, మెదక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేయాలని తూప్రాన్ రూరల్, చేగుంట, మనోహరాబాద్, తూప్రాన్, నర్సాపూర్ పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని నివేదికలు పంపించారు

నిర్మల్ జిల్లాలో..
నిర్మల్ జిల్లాలో నూతనంగా నిర్మల్ ట్రాఫిక్, బైంసా ట్రాఫిక్, నిర్మల్ మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు నిర్మల్ టౌన్, బైంసా టౌన్ పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని నివేదికలు సమర్పించారు.

కామారెడ్డి జిల్లాలో%ా
%కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి ట్రాఫిక్, కామారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు దేవన్పల్లి, కామారెడ్డి, బిచ్కుంద పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని ప్రతిపాదనలు పంపించారు.

భద్రాది కొత్తగూడెం జిల్లాలో..
భద్రాది కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట సబ్ డివిజన్, అన్నపురెడ్డిపల్లి సర్కిల్, పాల్వంచ ట్రాఫిక్, ఉమెన్ పోలీస్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేయాలని, అలాగే కొత్తగూడెం ట్రాఫిక్, దుమ్ముగూడెం, పాల్వంచ, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని నివేదికలు రూపొందించారు.

మహబూబాబాద్ జిల్లాలో
మహబూబాబాద్ జిల్లాలో కొత్తగా మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, కేసముద్రం, గూడూరు, తొర్రూరు, మరిపెడ పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని ప్రతిపాదనలు తయారు చేశారు.

పదోన్నతుల సమస్యకు పరిష్కారం
గత ప్రభుత్వం తీసుకు వచ్చిన 317 జీవో వల్ల నష్టపోయిన 2012 బ్యాచ్ కు చెందిన ఎస్ఐలకు ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల పదోన్నతులు లభించనున్నాయి. 2012 బ్యాచ్ లో 146 మంది ఎస్ఐలుగా పోలీసు శాఖలో చేరగా ఇప్పటి వరకు 60 మంది మాత్రమే ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి పొందారు. నాలుగేళ్ల క్రితం కొంతమందికి పదోన్నతులు రాగా మిగతావారు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. తమ బ్యాచ్‌కు చెందిన వారికే సెల్యూట్ చేయాల్సి పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పదోన్నతుల సమస్య పరిష్కరించాలని మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. తాజా నిర్ణయంతో 79 పోలీస్ స్టేషన్లు అప్‌గ్రేడ్ అయితే 2012 బ్యాచ్ ఎస్ఐ ల పదోన్నతుల సమస్యకు పరిష్కారం లభించనుంది.

# ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్

హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్గంలో టికెట్లు ముందస్తు రిజర్వేషన్ కోసం https: //tgsrtcbus.in వెబ్ సైట్‌ని సందర్శించాలని సూచించారు.
దేశంలో అది పెద్ద నగరాల్లో బెంగళూరు ఒకటి. అక్కడ సైతం తెలంగాణ ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. అలాగే పలువురు వ్యాపార నిమిత్తం తరచూ కర్ణాటక రాజధాని బెంగుళూరు వెళ్లి వస్తూ ఉంటారు. అంతేకాదు.. ప్రభుత్వ కొలువులు నిర్వహించే ఉన్నతాధికారులు సైతం అక్కడ ఉన్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ రాయితీని తీసుకు వచ్చారని సమాచారం. మరోవైపు శని, ఆదివారాలు సెలవులు. ఈ నేపథ్యంలో బెంగుళూరు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లి వచ్చారు అత్యధికంగా ఉంటారు.
అలాంటి వారు.. ఈ రాయితీ పథకాన్ని వినియోగించుకొంటే వారికి నగదు ఆదా అవుతోందని ఆర్టీసీ అధికారులు వివరిస్తున్నారు. ఇంకోవైపు.. హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో సైతం ఈ తరహా ప్రవేశపెట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. అదీకాక ఇప్పటికే ఆర్టీసీ ఎండీ, వైస్ చైర్మన్ వి.సి. సజ్జనార్.. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో ప్రయాణికులకు రాయితీ కల్పిస్తున్నట్లు.. ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అందుకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# సాగు నీరుపై రేవంత్ సమీక్ష

ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు.

నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# పెద్దగట్టుకు పోటెత్తిన భక్త జనం

ప్రారంభమైంది. రెండో రోజు సోమవారం సౌడమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ విగ్రహాలను పూజించారు. ప్రత్యేకంగా బోనాలు వండి నైవేద్యం సమర్పించి సౌడమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. పెద్దసంఖ్యలో జీవాలను దేవతలకు బలిచ్చారు. మహిళలు తలపై గంపలు పెట్టుకుని నృత్యాలు చేస్తూ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. యాదవులు గజ్జెల లాగులు ధరించి, కటారీ విన్యాసాలతో భేరీలు మోగిస్తూ ఓ లింగా అంటూ నామస్మరణ చేశారు. మహిళలు పూనకాలతో ఊగిపోయారు. గుట్టపై నుంచి ఎటు చూసినా ఐదు కి.మీ. వరకు భక్తుల టెంట్లు, గుడారాలే కనిపించాయి. 6 లక్షల మందికి పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు.

నేడు పెద్దగట్టులో చంద్రపట్నం..
లింగమంతులస్వామి జాతర మూడో రోజైన మంగళవారం ఉదయం చంద్రపట్నం వేస్తారు. యాచకులతో కలిసి రాజులు, పూజారులు గుడి ప్రాంగణంలో చంద్రపట్నం వేసి భైరవునికి పోలు రాస్తారు. ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామం నుంచి వచ్చిన ఎడ్ల బండ్లేకాక వివిధ వాహనాలు ప్రత్యేక పూజల అనంతరం కేసారానికి తిరుగు ప్రయాణమవుతాయి. భక్తులు చంద్రపట్నం వీక్షించడానికి భారీగా హాజరవుతారు.

సంప్రదాయాల పరిరక్షణకు కృషి: మంత్రి ఉత్తమ్
రాష్ట్రంలో సమ్మక్క–సారక్క జాతర తర్వాత దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు అంతటి ప్రాశస్త్యం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సంప్రదాయాల రక్షణ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సోమవారం పెద్దగట్టు జాతరకు వెళ్లిన ఉత్తమ్.. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి భేరీ మోగించి.. లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. 16వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని ఉత్తమ్ అన్నారు. జాతర ఏర్పాట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ.5 కోట్లను కేటాయించారని చెప్పారు. ఈ జాతరకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీసగఢ్, మహారాష్ట్ర నుంచి 30 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. కాగా, లింగమంతులస్వామిని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.

# రేషన్‌కార్డులు ఇవ్వండి

గామసభలు, మీ సేవల్లో వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలన్నారు. అర్హులైన వారందరికీ కొత్త కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. రేషన్‌కార్డుల కోసం ఇప్పటికే పలుమార్లు అవకాశం ఇచ్చినా మీసేవ కేంద్రాల వద్ద రద్దీ ఎందుకు ఉంటోందని అధికారులను ప్రశ్నించారు. అయితే దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ చేసుకుంటున్నాయని, అందుకే రద్దీ ఉం టోందని అధికారులు చెప్పారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. దరఖాస్తు వచ్చిన వెంటనే కార్డులు జారీ చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డుల జారీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం రూపొందించిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు.

# కొత్త సీఈసీగా జ్ఞానేశ్‌కుమార్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ ):
ప్రస్తుతం ఎన్నికల కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్‌కుమార్.. భారతదేశ 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)గా నియమితులయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికల కమిషనర్‌గా.. ప్రస్తుతం హరియాణా సీఎసగా విధులు నిర్వర్తిస్తున్న వివేక్ జోషి (1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి) నియమితులయ్యారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం మంగళవారం ముగియనున్న నేపథ్యంలో.. తదుపరి సీఈసీని ఎంపిక చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ సోమవారం భేటీ అయింది. ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్‌కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితా నుంచి జ్ఞానేశ్‌కుమార్‌ను సీఈసీగా వారు ఎంపిక చేసి తమ నిర్ణయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఫారసు చేసినట్టు కేంద్ర న్యాయశాఖ వెల్లడించింది.
కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన జ్ఞానేశ్‌కుమార్ (61) గతంలో పలు కీలక శాఖల్లో సేవలందించారు. ఆర్టికల్ 370ని నిర్వీర్యం చేసే బిల్లు రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. అయోధ్యలో రామమందిరం కేసుకు సంబంధించిన పత్రాల వ్యవహారాన్ని.. హోం శాఖలో అదనపు కార్యదర్శిగా ఆయనే పర్యవేక్షించారు.
'శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, కేంద్ర సహకార శాఖల కార్యదర్శిగా పనిచేశారు. గత ఏడాది జనవరిలో ఆయన రిటైర్ అయ్యారు. సీఈసీ పదవిలో 2029 జనవరి 26 దాకా ఆయన కొనసాగనున్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి.. 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ (అప్పాయింట్‌మెంట్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టర్మ్ ఆఫ్ ఆఫీస)చట్టం–2023' పేరుతో రూపొందించిన కొత్త చట్టం ప్రకారం సీఈసీ నియామకం ఇదే మొదటి సారి కావడం విశేషం.
కాంగ్రెస్ అభ్యంతరం..
పాత విధానం ప్రకారం.. ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి కూడా సభ్యుడిగా ఉండేవారు. అయితే, 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టంలో.. భారత ప్రధాన న్యాయమూర్తికి బదులు కేంద్ర మంత్రివర్గం నామినేట్ చేసే మంత్రికి స్థానం కల్పించింది (దాని ప్రకారమే ఇప్పుడు కేంద్ర మంత్రివర్గం తరపున కేంద్రమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి కమిటీలో సభ్యుడిగా హాజరయ్యారు). దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై తీర్పు వచ్చే దాకా కొత్త చట్టం ప్రకారం నూతన సీఈసీ నియామకాన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. ఉన్నతస్థాయి కమిటీ సమావేశానికి హాజరైన రాహుల్‌గాంధీ సైతం.. అసలు ఈ భేటీనే జరిపి ఉండకూడదంటూ తన అసమ్మతిని లిఖిత పూర్వకంగా తెలిపారు. ఆ పిటిషన్లపై సుప్రీంలో బుధవారమే విచారణ జరగనున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.
రాజీవ్‌కుమార్‌కు వీడ్కోలు
ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ పదవీకాలం మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో.. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఆయనకు వీడ్కోలు పలికింది. రాజీవ్ కుమార్ 2020 సెప్టెంబరు 1 న కేంద్ర ఎన్నికల సంఘంలో ఎన్నికల కమిషనర్‌గా చేరారు. 2022 మే 15న దేశ 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమిషన్‌లో 4.5 సంవత్సరాల పాటు సాగిన ఆయన పదవీ కాలంలో అనేక సంస్కరణలు జరిగాయి. కాగా.. ఎన్నికల ఫలితాలను అంగీకరించలేని పార్టీలు.. ఎన్నికల కమిషన్‌ను బలిపశువును చేస్తున్నాయని వీడ్కోలు కార్యక్రమంలో రాజీవ్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా జరిగే ఎన్నికల ప్రక్రియలో ప్రతిదశలోనూ పాల్గొనే అభ్యర్థులు, పార్టీలు.. ఏ దశలోనూ అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా, అప్పీళ్లు దాఖలు చేయకుండా.. ఎన్నికలు ముగిశాక మాత్రం ప్రజల్లో ఆ ప్రక్రియపై అనుమానాలు రేకెత్తించే ప్రయత్నాలు చేయడం అవాంఛనీయం అని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

## వస్త్ర ఎగుమతులను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం

రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. వస్త్ర రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోంది. భారతదేశం అధిక–గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోంది. వస్త్ర రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వస్త్ర రంగం గతేడాది 7 శాతం వృద్ధిని నమోదు చేసింద%--%ని మోదీ కొనియాడారు.మా ప్రభుత్వం సాంకేతిక వస్త్ర రంగంపై దృష్టి సారించింది. టెక్స్‌టైల్ రంగానికి బ్యాంకులు సహాయ సహకారాలు అందించాలి. టెక్స్‌టైల్ రంగం మరింత అభివృద్ధి చెంది ఎక్కువ మందికి ఉపాధి కల్పించాల%--%ని ప్రధాని మోదీ సూచించారు. ఢిల్లీలో జరుగుతున్న ఈ భారత్ టెక్స్–2025 కార్యక్రమం ఫిబ్రవరి 14 నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో 120కి పైగా దేశాలు పాల్గొంటున్నాయి.

## సింగరేణి ఉన్నతి కోసం కృషి చేసేవాళ్లకే ప్రాధాన్యం

### అధికారులతో సిఎండి బలరామ్ స్పష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):
సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో నేడు ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పొరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు.
ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పొరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.

ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), శ్రీ కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# లంబాడీ అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే లంబాడీ

-మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి
-నా గెలుపులో కీలక పాత్ర బంజారులదే
-లంబాడీలను, నాయకులను కాంగ్రెస్ హక్కున చేర్చుకుంటుంది
-సేవాలాల్ అందరికి అదర్శనీయుడు.
-సేవలాల్ జయంతిని ప్రభుత్వం చేయడం ఆ జాతికి గర్వకారణం.
-కూసుమంచిలో ఘనంగాసేవలాల్ జయంతి వేడుకలు
-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**

లంబాడీ అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడీ అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని బంజారా భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించింది అన్నారు. బంజారాలను ఎస్టీలో చేర్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ దేనని, లంబాడీలు గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సేవాలాల్ ను బంజారాల ఆరాధ్య దైవంగా పిలుస్తారు. అతన్ని హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకుఆదర్శంగా ఎన్నో సేవాకార్యక్రమాలు చేయడంలో దేవుడయ్యాడని తెలిపారు.

సేవాలాల్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని, బ్రిటిష్ పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించి ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సమాజ మార్గదర్శకత్వంలో కీలక పాత్ర పోషించారని, ఆయన చూపిన మార్గం ఆదివాసీ ఉద్యమాలకు, సామాజిక సమానత్వ పోరాటాలకు ప్రేరణగా నిలుస్తోందని, గోండు తెగకు చెందిన మహానుభావుడిగా, సమాజ సేవకుడిగా, ఆదివాసీ హక్కుల పరిరక్షకుడిగా గుర్తింపు పొందారు. గోండు తెగ ప్రజలను ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు ఉద్యమించారు. అప్పటి ఆధిపత్య వ్యవస్థల పై పోరాడి, ఆదివాసీలను వారి హక్కుల గురించి చైతన్యం కలిగించారు. ఆయన ఆదివాసీ తెగల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ నూతన మార్గదర్శనం ఇచ్చారు. మహారాజ్ ను ఆధ్యాత్మిక గురువుగా, ధర్మ పరిరక్షకుడిగా భావిస్తారని, తెలంగాణ ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ... ఆదివాసీ ప్రజలకు గౌరవం ఇస్తోందన్నారు. ఆదివాసీ గౌరవాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇదే వేదికగా నూతన భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



**ఘనంగా సేవలాల్ జయంతి వేడుకలు**

కూసుమంచి మండల కేంద్రంలోని సేవాలాల్ భవన నిర్మాణ ప్రాంగణంలో పాలేరు నియోజకవర్గ స్థాయి సేవాలాల్ జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. లంబాడీలాందరు తమ కుల ఆచారం వస్త్రాలను ధరించి. వేడుకలో పాల్గొన్నారు. బంజారా సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సేవలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. మహిళలు కోలాటమాడంగా పురుషులు బంజారా డ్యాన్సులతో అలరించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

**మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం**

కూసుమంచి మండల కేంద్రంలో జరిగే సేవలాల్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు నియోజకవర్గ బంజార నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు లంబాడి వస్త్రాలను ధరించారు. అనంతరం ర్యాలీగా సేవాలాల్ భవన్ వద్దకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన బోగాబండారం వేడుకలో పాల్గొన్నారు. సేవాలాల్ కు బోగాబండారం వేసి నమస్కరించారు. అనంతరం సభా వేదికపై బంజారా నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్, బోడా మంగిలాల్, బంజారా సంఘం నాయకులు ధరావత్ రామ్మూర్తి, భూక్య సురేష్ నాయక్, అజ్మీర. అశోక్ నాయక్ ,ధరావత్ బాబు నాయక్, చందు నాయక్ ,శివాజీ, ఇస్లావత రవి , సురేష్ నాయక్ , జర్పుల. బద్రీనాథ్ ధరావత్ నరేష్, బానోతు వినోద, భానుత్. రామ్ కుమార్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథ తెలంగాణ ముక్తి ప్రదాత కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)**

ఓదెల మల్లిఖార్జున స్వామి దేవస్థానం నందు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఘనంగా పుట్టినరోజు వేడుకలు ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేశారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈసందర్భంగా ఓదెల మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ మాట్లాడుతూ కేవలం ఒక్కసంవత్సర కాలంలో బంగారు తెలంగాణ దిశ గా దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణను ఆగం చేసి హైడ్రా పేరుతో పేద ప్రజల బతుకులను నడి రోడ్డు పై వేసి ఇచ్చిన హామీల లో ఒక్కటి కూడా పూర్తి చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేవిధంగా మళ్ళీ తెలంగాణను సస్యశ్యామలంగా మార్చుకునే విధంగా మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ఆదేవుడిని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు డాక్టర్ కనికిరెడ్డి సతీష్ ఆలయ మాజీ ధర్మకర్తలు మొండయ్య,వెంకటస్వామి,మొగిలి వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,గ్రామ శాఖ అధ్యక్షులుపోతుగంటిరాజు,రవి,తీర్థాల కుమార్,జలపతి, పోలోజు రమేష్. ఐ రెడ్డి కిషన్ రెడ్డి, బుద్దె పోశెట్టి, ఐలయ్య,బోగే సదానందం,రమేష్,శ్యాం, రమణారెడ్డి,రాజు, శ్రీనివాస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా పోటీలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -17(అక్షరం న్యూస్ )**

భేటీ బచావో.. బేటి పడావో పథకము 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజన్న జిల్లా విద్యాధికారి ఆదేశాలకు మేరకు సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో 8వ తరగతి 9వ తరగతి చదువుతున్నటువంటి బాలికలకు కబడ్డీ, చెస్ పోటీలు అదేవిధంగా ఆరవ ఏడవ తరగతి చదువుతున్నటువంటి బాలికలకు పరుగు పందెం (100 మీటర్లు) నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ ఒక ప్రకటన లో తెలిపారు..... అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని అదేవిధంగా భ్రూణ హత్యలను నిర్మూలించాలని సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి తెలపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, వీరాస్వామి, గోవర్ధన్, శ్రీనివాస్ జ్యోతి రాణి , జోత్స్న, ఎల్లారెడ్డి, వేమ ఉపాధ్యాయులు రాజశేఖర్లు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్నవారికోసం విజ్జన్నా యువసేన అండగా..మంచం పట్టిన యువకుడికి చేయూతనిచ్చిన వినోద్ రెడ్డి

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:**

మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నిట్టూరి కిరణ్ కుమార్ అనే పేషెంట్ కు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు రెండు దశాబ్దాల కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అల్ల%శీ% వినోద్ రెడ్డి స్పందించి కిరణ్ కుమార్ కొద్దిగా రోజులుగా మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న యువకుడికి చేయూతనిచ్చారు. ఓ మిత్రుడు ద్వారా సమాచారం తెలుసుకున్న వినోద్ రెడ్డి చలించి నెలమందులు సైతం కొనుక్కోలేని దీన స్థితిలో ఉన్న కిరణ్ కుమార్ వద్దకు స్వయంగా వెళ్లిన అల్ల%శీ% వినోద్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి గమనించి.. విచారం వ్యక్తం చేసి విజ్జన్న యువసేన వంతుగా 5000 సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావుపై అపారమైన గౌరవంతో విజ్జన్న యువసేనను స్థాపించి ఆపదలో ఉన్నవారికి విజ్జన్న యువసేన పక్షానసహాయాన్ని అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 20 ఏళ్లకు పైగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. విజ్జన్న యువసేన సేవా కార్యక్రమాలు మునుముందు ఉంటాయన్నారు. నిజమైన నిరుపేదలకు సాయం అందించడమే విజ్జన్న యువసేన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, నిట్టూరి ప్రభుదాస్, అమృత ఆసంపల్లి బుచ్చయ్య, ఎడెల్లి రాములు, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు విజ్జన్న యువసేన పక్షాన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ప్రకటించారు.



# గూడూరు గ్రామం లో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -17(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత,తొలి ముఖ్యమంత్రి తెలంగాణ సాధకులు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల.చంద్రశేఖర్ రావు జన్మదిన ము సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో . కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్.బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్. కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షులు చెక్కపెల్లి వెంకటేష్.బీ ఆర్ ఎస్ యూత్ ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ మహేష్ మనీష్ వెంకటేష్ గణేష్ మహేష్ టిల్లు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :**

హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని,కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)**

నూతనకల్ గ్రామానికి చెందిన భారత్ రెడ్డి నిఖిల ల వివాహం మహోత్సవం వైభవంగా జరిగింది. వివాహ మహోత్సవానికిజిల్లా యువ నాయకుడు అడపా అనిల్ తన ఫ్రెండ్ వివాహానికి తన స్నేహితులతో హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరబాబు ముదిరాజు. పోలోజో నరేష్ ముత్తుమ్ ఉదయి. రమేష్ కర్నాటి పులి. వినోద్ సోదా. శ్రీకాంత్ నగ్న బోయిన. ప్రశాంత్.సా.యి. తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూర్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏన్కూర్ /ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ లో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్నారం క్రాస్ రోడ్ నుండి మండల పరిధిలోని నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు అపర భగీరధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆధ్వర్యంలో కెసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలోని చర్చి, మసీద్ లోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ల

# పేద కుటుంబానికి కేకే చేయూత.

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు మంగలి దేవవ్వ అనారోగ్యము తో మృతి చెందడం తో .వారి కుటుంబానికి ఆర్థిక సాయం ను సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పంపి ఇవ్వడం తో స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందచేశారు వారి కుటుంబం కు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియచేశారు కుటుంబ సభ్యులు కేకే కు కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాడుపు కొమురయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నె భాను, చిట్టబోయిన దేవేందర్ బండిపెల్లి నవీన్, బాలయ్య , జినుక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రోజమ్మ కు ఘన నివాళులర్పించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 17 (అక్షరంన్యూస్)**

కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు కొనకంచి మోషే మాతృ మూర్తి రోజమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశదినకర్మ ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనుహాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# నిరంతర సేవా కార్యక్రమాల్లో అల్లం ..



మంచం పట్టిన యువకుడికి చేయూతనిచ్చిన వినోద్ రెడ్డి..

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్బీ**

సాయంపెద్దపల్లి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన నిట్టూరి కిరణ్ కుమార్ అనే పేషెంట్ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. రెండు దశాబ్దాల కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అల్ల%శీ% వినోద్ రెడ్డి స్పందించి కిరణ్ కుమార్ కొద్దిగా రోజులుగా మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న యువకుడికి చేయూతనిచ్చారు. ఓ మిత్రుడు ద్వారా సమాచారం తెలుసుకున్న వినోద్ రెడ్డి చలించి నెల నెలమందులు సైతం కొనుక్కోలేని దీన స్థితిలో ఉన్న కిరణ్ కుమార్ వద్దకు స్వయంగా వెళ్లిన అల్ల%శీ% వినోద్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి గమనించి.. విచారం వ్యక్తం చేసి విజ్ఞన్న యువసేన వంతుగా 5000 సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావుపై అపారమైన గౌరవంతో విజ్ఞన్న యువసేనను స్థాపించి ఆపదలో ఉన్నవారికి విజ్ఞన్న యువసేన పక్షానసహాయాన్ని అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 20 ఏళ్లకు పైగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. విజ్ఞన్న యువసేన సేవా కార్యక్రమాలు మునుముందు ఉంటాయన్నారు. నిజమైన నిరుపేదలకు సాయం అందించడమే విజ్ఞన్న యువసేన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, నిట్టూరి ప్రభుదాస్, అమృత ఆసంపల్లి బుచ్చయ్య, ఎడెల్లి రాములు, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు విజ్ఞన్న యువసేన పక్షాన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ప్రకటించారు.

# ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:**





ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకా రం వికెవి ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వ హించారు పట్టణ అధ్యక్షుడిగా విద్య రవికు మార్ ప్రధాన కార్యదర్శిగా పద్మ కాశీరాం కె వి చందు కోశాధికారిగా గోడ రామకృష్ణ ఉ పాధ్యక్షులుగా షేర్ల సోమేశ్వర్ షేర్ల వెంకటే శం షేర్ల రాజు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సు రేందర్ హాజరై నూతన కార్యవర్గానికి శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలిసంఘంఅధ్యక్షుడు సిరిగాద లక్ష్మీ నరసింహులు పద్మ పందరి బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ బీ ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కు మార్ శ్రవణ్ కుమార్ రాము తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్నవారికోసం విజ్ఞన్నా యువసేన అండదండ

### నిరంతర సేవా కార్యక్రమాల్లో అల్లం .. మంచం పట్టిన యువకుడికి చేయూతనిచ్చిన వినోద్ రెడ్డి..

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్**



సాయంపెద్దపల్లి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన నిట్టూరి కిరణ్ కుమార్ అనే పేషెంట్ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. రెండు దశాబ్దాల కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అల్ల%శీ% వినోద్ రెడ్డి స్పందించి కిరణ్ కుమార్ కొద్దిగా రోజులుగా మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న యువకుడికి చేయూతనిచ్చారు. ఓ మిత్రుడు ద్వారా సమాచారం తెలుసుకున్న వినోద్ రెడ్డి చలించి నెల నెలమందులు సైతం కొనుక్కోలేని దీన స్థితిలో ఉన్న కిరణ్ కుమార్ వద్దకు స్వయంగా వెళ్లిన అల్ల%శీ% వినోద్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి గమనించి.. విచారం వ్యక్తం చేసి విజ్ఞన్న యువసేన వంతుగా 5000 సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావుపై అపారమైన గౌరవంతో విజ్ఞన్న యువసేనను స్థాపించి ఆపదలో ఉన్నవారికి విజ్ఞన్న యువసేన పక్షానసహాయాన్ని అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 20 ఏళ్లకు పైగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసా గి స్తున్నామన్నారు. విజ్ఞన్న యువసేన సేవా కార్యక్ర మాలు మునుముందు ఉంటాయన్నారు. నిజమైన నిరుపేద లకు సాయం అందించడమే విజ్ఞన్న యువసేన లక్ష్యం అన్నారు. తాడూరి శ్రీమాన్, నిట్టూరి ప్రభుదాస్, అమృత ఆసంపల్లి బుచ్చయ్య, ఎడెల్లి రాములు, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు విజ్ఞన్న యువసేన పక్షాన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ప్రకటించారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

### .... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి.. సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17( అక్షరంన్యూస్)**

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచను చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు. మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ. ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని, పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి....

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలు బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలి.. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా బ్యాంకింగ్ సేవలు అందించాలి.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తఫా నగర్ బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**

బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రభుత్వ రంగ బ్యాంకు నూన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు. బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగపడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని, బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే బ్యాంకింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి, మనం చేసే వ్యాపారాలకు సంబంధించిన సంపూర్ణ లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని అన్నారు. బ్యాంకు నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పరిసరాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ వంటి అనేక సేవలు అందించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. బ్యాంకులు అందించే రుణాలను మంచి పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ సేవలు అందడం ద్వారా సమాజంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ. హనుమంత రెడ్డి, ఏజిఎం లు టి. సర్వేష్, ఎన్. సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఆత్మ గౌరవం కే.సి.ఆర్ - గుండాల కృష్ణ యస్.బి.ఐ.టి. లో మొక్కలు నాటి ఉద్యమ నేత జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**

మలిదశ తెలంగాణా ఉద్యమ నేత, రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా స్థాయిన యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నిలిపి అసాధ్యమనుకున్న రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసిన కే.సి.ఆర్. మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కృష్ణ కోరారు. తన ప్రాణాలను సైతం లెక్కించక సాధించిన తెలంగాణా రాష్ట్రం దేశ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువచ్చిందని వారు గుర్తు చేసారు. కే.సి.ఆర్. పాలనా కాలం రాష్ట్ర నిర్మాణంలో సువర్ణక్షరాలతో లిఖించదగినదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. రైతులు, విద్యార్థులు మరియు మహిళలు కే.సి.ఆర్. పాలనలో బంగారు తెలంగాణాకు సాక్షులు అని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కే.సి.ఆర్. పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 17:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మ%శీ%డల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మం డల ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, కావటి రాజయ్య, బొల్లపల్లి శ్రీనివాస్, లొక్కుంట్ల సృ జన్, దుబ్బాక హరీష్, ముక్క పరుశరాములు, దొనికెల రమాదేవి, తిప్పారపు బాబురావు, పరుశరాములు, గైని శ్రీనివాస్, కొడిదేటి శంకర్, బండి కుమార్, రాచర్ల అనిల్, కావటి యాదగిరి,ఎడ్ల బాలరాజు, సురేష్, రహీం, సతీష్, శ్రీకాంత్, నర్సింహులు ముప్పిడి యాదగిరి, చాట్ల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణరాష్ట్రతొలి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

–మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు,తెలంగాణ రాష్ట్ర సాధకుడు,బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జన్మదిన వేడుకలను వెల్గటూర్ పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబెడ్కర్ కూడలిలో నాయకులు కేక్ కట్ చేసి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లూరిరామ్ చందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్ కుమార్, మూగల సత్యం, గుండ. జగదీశ్వర్, సంకోజు తిరుమల్, బందెల రాజేష్, రామిళ్ళ సనీల్, బందెల నరసయ్య, కుంటాల రాజు, కుమ్మరి వెంకటేష్, బాలసాని సత్యం, ఎర్రోళ్ల మహేష్, మోకనపల్లి రాజమ్మ, పర్ష కోటయ్య, మూగల భాను, షేక్ దస్తగిరి, కునమల్ల లింగమూర్తి, ఎర్రం పోషమల్లు, క్యాతం రాజేశ్వరి, తరాల తిరుపతి, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ కరెంటు సరఫరా కోసం స్థంభాల ఏర్పాటును అడ్డుకున్న గ్రామస్థులు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 17:**



క్రషర్ కు కరెంటు సరఫరా చేయడానికి విద్యుత్తు శాఖ అధికారులు స్థంభాలను ఏర్పాటు చేయడాన్ని గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన మండలంలోని మాదారం గ్రామ శివారులో సోమవారం చోటు చేస కుంది. మాదారం గ్రామ శివారులో ఉన్న అనంతరాయి గుట్ట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రషర్ కు విద్యుత్తు సరఫరా చేయడానికి ఆ శాఖకు సంబంధించిన అధికారులు 11 కేవీ విద్యుత్తు సంభాలను ఏర్పాటు చేస్తుండగా, మాదారం గ్రామస్థులు అడ్డుకు న్నారు. క్రషర్ ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల ఉన్న పంట పొలాలలో చిన్న చిన్న రాళ్లతో పాటు క్రషరు సంబంధించి డస్ట్ పౌడర్ పడి పంట నష్టంతో పాటు ఇళ్లు దెబ్బతినే ప్రమాదముందని గ్రామస్థులు విద్యుత్తు శాఖ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఇక్కడ క్రషర్ ఏర్పాటు చేయవద్దని క్రషర్ యాజమానికి, అధికారులకు తెలియజేసిన పట్టించుకోకుండా క్రషర్ ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్థులు వాపోయారు. ఇప్పటికైనా క్రషర్ ఏర్పాటు చేయడాన్ని విరమించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని క్రషర్ ఏర్పాటు చేస్తున్న యాజమాని, అధికారులను గ్రామస్థులు హెచ్చరించారు.

## భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి-తహశీల్దార్ శేఖర్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**
– మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చే భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాట్లు కోసం వివిధ శాఖలతో తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు పార్కింగ్ శానిటేషన్ క్యూ లైన్లు చలువ పందిళ్లు మంచినీటి వసతి గోదావరి స్నాన ఘాట్లు క్లీనింగ్ వంటి సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తహశీల్దార్ శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కాంతరెడ్డి ,ఎంపీడీవో విద్యుత్ శాఖ ఏఈ హెల్త్ డిపార్ట్మెంట్ పోలీస్ శాఖ ఆర్డబ్ల్యూఎస్ మెగా కంపెనీ సిబ్బంది మరియు కోటిలింగాల గ్రామపంచాయతీ సెక్రటరీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవాలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్సాలో ఎస్సై కొండా విజయ్ కు ఘన సన్మానం



**మద్నూర్ /ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో గల శేఖాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి దారుల్ ఉలుమ్ మదర్సాలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గంలోని ఆయా మండలాల నుండి ప్రజలు మాదార్స కార్యక్రమం లో పాల్గొన్నారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా భక్తి మార్గంలో నడవాలని అదేవిధంగా పవిత్రమైన రంజాన్ మాసంలో ఏవిధమైన ఆచారాలను పాటించాలో సుధీర్ఘంగా వివరించారు. ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని పేర్కొన్నారు. చట్టాలనుగుణంగా నడవాలని సూచించారు. మాదార్స కార్యక్రమానికి వచ్చిన వారికి మాదార్స కమిటీ వాళ్ళు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . అనంతరం మద్నూర్ మండల ఎస్సై కొండా విజయ్ ను శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రయిస్ ఖాన్, మోలానా షబ్బీర్, ఫఖ్రూ పటేల్, షేఖ్ అఫ్సర్, మొహమ్మద్ బషీర్, నసీర్ పటేల్ మరియు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ అంటే ...మఖాన్ శ్రీధర్ రేవంత్



**జ్యోతి నగర్ ఎన్టీపీసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎం ఎస్ ఆర్ అంటే మక్కాన్సింగ్ శ్రీధర్ బాబు రేవంత్ రెడ్డి అని కొత్త భాష్యం చెప్పారు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి. గోదావరిఖని గౌతమి నగర్ లో సోమవారం జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన ప్రసంగిస్తూ ఎమ్మెస్సార్ కలిశారంటే తన గెలుపు ఖాయం అని అన్నారు. ఎమ్మెస్సార్ అంటే అని కొత్త నిర్వచనం చెప్పడంతో అక్కడికి హాజరైన సబికుల్లో ఉత్సాహం హర్షద్వనాలు వ్యక్తమయ్యాయి. వేదికపై కూర్చున్న శ్రీధర్ బాబు మక్కాన్సింగ్ లక్ష్మణ్ కుమార్ తదితరులు చిరునవ్వులు చిందించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వంతో తాను పరిష్కరిస్తానని చెప్పారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -17(అక్షరం న్యూస్ )**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతుల పక్షాన నిలుస్తూ రైతుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. వారి స్వగృహంలో నామాపూర్ గ్రామంలో సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారం నమ్మవద్దని తెలిపారు.ఎస్సారెస్పి వరద కాలువ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ కు నీటిని అందించి అక్కడి నుంచి సిరిసిల్ల నియోజకవర్గానికి సాగునీరు అందించడం జరుగుతుంది అని తెలిపారు అబద్ధపు పునాదుల మీద ఏర్పడ్డ బీఆర్ఎస్ పార్టీ అవే అబద్దాలతో పబ్బం గడుపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని. కాళేశ్వరం ప్రాజెక్టుకు బీటలు వారి, పగుళ్ళు వారి దానిని నిరూపయోగంగా ఉంచి చుక్క నీరులేని కాళేశ్వరం ప్రాజెక్టుతో మిడ్ మానేరులోకి ఎలా నీరు వస్తుందని ప్రశ్నించారు. లక్ష కోట్ల తో నిర్మించి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన కేటీఆర్, ఆ పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ గోదావరి జిల్లాలు కాళేశ్వరం ద్వారా అందుతున్నాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు.తొమ్మిదవ ప్యాకేజీని పై నిర్లక్ష్యం చేసి కేటీఆర్ ఇప్పుడు మల్లన్న సాగర్ తో ఎగువ మానేరులోకి ముస్తాబాద్ కు గోదావరి జలాలు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నారని అన్నారు. తొమ్మిది, పదోవ ప్యాకేజీలను పూర్తి చేయని అసమర్ధ కేటీఆర్ తన తప్పును తప్పిపుచ్చుకునేందుకే కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయని గ్లోబల్ ప్రచారానికి తెరలేపారని,. వారు చేసిన తప్పులకే ప్రజలు శిక్షించి అధికారాన్ని కోల్పోయేలా చేసి కాంగ్రెస్ కు పట్టం కట్టిన విషయాన్ని మరిచిపోయారని ఆరోపించారు. ఇక్కడి ప్రాంత రైతులకు సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ వరద కాలువల ద్వారా మల్లన్న సాగర్ తో ఎగువ మానేరు నింపి కాలువల ద్వారా గ్రామాలలోని చెరువులను, కుంటలను గోదావరి జలాలతో నింపుతున్నామని పేర్కొన్నారు. మంత్రిగా పనిచేసి సీనియర్ నాయకుడుగా చెప్పుకునే సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు నకిర్తి కనకవ్వ అనే రైతుకు రైతు భరోసా తక్కువగా పడ్డదని అబద్ధపు ప్రకటనలు చేసి అపాసు పాలయ్యాడని అన్నారు. కనుకవ్వకు 11 గుంటల స్థలం ఉండగా ఆ మేరకే రు 1650 రూపాయలు బ్యాంకులో జమ చేసామని ఆమెకు 31 గుంటల స్థలం ఉన్నట్లు హరీష్ రావు పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికలు, టీవీలలో కనబడడం కోసం అసత్య ప్రచారాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగిస్తే 10 ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులను చేశారని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో చేసిన ప్రకటనను కేటీఆర్ అబద్ధమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి..

**జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి..**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్..**

**ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు






మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లి కాంగ్రెస్ అడ్డా అని నిరూపించాలి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 17:**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి కార్యకర్తలు సమిష్టిగా అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా గ్రంథాల చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని కుర్చపల్లి, కోమల్ల, కంచనపల్లి గ్రామంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం అధ్యక్షత వహించగా, మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడారు కార్యకర్తలు సమిష్టిగా అంకిత భావంతో కృషిచేసి కంచనపల్లి కాంగ్రెస్ అడ్డా అని.. గ్రామంలో మరో పార్టీకి అవకాశం లేదని స్థానిక సంస్థల ఎన్నికలలో చూపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు, ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనతకాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 87 శాతం మంది రైతులకు రుణ మాఫీ జరిగిందని, కొన్నిసాంకేతిక కారణాల వల్ల 13 శాతం మంది రైతులకే రుణ మాఫీ జరుగలేదని, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రందివాళ తీసిన విషయాన్ని పక్కన పెట్టి బీఆర్ఎస్ నాయకులు రుణ మాఫీ, రైతు భరోసాపై అవాక్కులు..ఛవాక్కులుగా మాట్లాడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాసాన్ పల్లి లింగాజీ, మేకల నరేందర్, మంద రమేష్, లోనే శ్రావణ్, రంగోజు ఈశ్వరయ్య, లోనే రవి, తోటకూరి రమేష్, కావటి భాస్కర్, సిద్దేశ్వర్, కొలిపాక మల్లేష్, లోనే నితిన్, తీజు, మహమ్మద్ షబ్బీర్ మియా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల కు జేఎన్టీయూహెచ్ అటానమస్ హెూదా

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్**




ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి, జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ జేఎన్టీయూహెచ్ వారిచే అటానమస్ హెూదా ఐదు సంవత్సరాలకు అటానమస్ హెూదా కల్పిస్తూ లెటర్ పొందడం జరిగింది ఈ అటానమ స్టేటస్ పొందినందుకు గాను నేడు కళాశాలలో అటానమస్ హెూదాకు సంబంధించిన లెటర్ను ఆవిష్కరించి విద్యార్థుల మధ్య ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లా ప్రజలకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందించాలనే లక్ష్యంతో 2008లో ఈ ఇంజనీరింగ్ కళాశాలను కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి స్థాపించి అదేవిధంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణలో ఎందరో మంది విద్యార్థులను తయారు చేయడం జరిగింది అని స్థాపించినా నాటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత ప్రమాణాలను పాటించి నాక్బి గ్రేడ్ సాధించామని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీచే అటానమస్ హెూదా పొందడం కాకుండా జెఎన్టియుహెచ్ కూడా అటానమస్ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇది గర్వించదగిన విషయం అని అన్నారు ఈ గుర్తింపును సాధించేందుకు కృషి చేసిన కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు సమానమైన విద్యను ఈ కళాశాలలో పొందే అవకాశం కల్పించడమే మా ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జిల్లాలో అటానమస్ హెూదా పొందిన తొలి కళాశాల కావడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు అత్యున్నత విలువలతో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించి వారిని మెరుగైన భవిష్యత్తుకు సిద్ధం చేయడమే తమ కళాశాల ముఖ్య లక్ష్యమని డా.అశోక్ కుమార్ పూట్ల తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణి గణేష్ అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఏఓ సురేష్ చొప్పరి వంశీ రాజీ రెడ్డి విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్ డాక్టర్ ఆరి ఫరాఫత్ ప్రభాకర్ స్వాతి డాక్టర్ అంబికా డాక్టర్ రామ్మోహన్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు - అండగా ఉంటా

### - ఎమ్మెల్యే: మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:**
అధైర్య పడవద్దని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు అన్నారు సదాశి వ నగర్ మండలంలోనిబొంపల్లిలోగత రెం డు రోజుల క్రితం సంగోజివాడి శ్రీకాంత్ శే ఖర్ లకు చెందిన నివాసపుగుడిసెలుప్రమా దవశాత్తు దగ్ధమయ్యాయి విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే సోమవారం వారిని పరా మర్శించి వారిలో ధైర్యాన్ని కల్పించారు బా ధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రాబోయే కాలంలో తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆరే రావాలి**

**పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి.**



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్**
తెలంగాణకు తిరిగి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు అక్కడే బిఆర్ఎస్ నియోజవర్గ యువకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన యువకులకు శీతల పానీయాలు వారికి రక్తదానం చేసినట్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు ఆనాటి ఉద్యమ సారథి తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంతో జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుగుతా ఉందనీ గ్రామ గ్రామాన పట్టణంలో వార్డు వార్డులో కేక్ కట్ చేసి గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఒకవైపు కేక్ కట్ చేసి సంబరాలతో పాటు మొక్కలు నాటి వృక్షార్చన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్నారని పేర్కొన్నారు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వృక్షార్జన కార్యక్రమాన్ని చేపట్టిన పాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువకులు ఈ సందర్భంగా రక్తాన్ని దానం చేయడం అభినందనీయమనీ అన్నారు తొలి తెలంగాణ ముఖ్యమంత్రి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు వారికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని సంతోషాన్ని ఇవ్వాలని మళ్లీ తిరిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టి తెలంగాణ ప్రజలందరికీ మరింత గొప్ప సేవ చేయాలన్నారు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరి తరపున ఇక్కడున్న నాయకుల అందరి తరపున కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పెద్దపల్లి మండల పార్టీ ఇన్చార్జి బండారి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కో ఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ మోబినోద్దీన్ వార్డు మాజీ కౌన్సిలర్లు మాజీ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రక్షిత మంచినీటి సరఫరా కై బ్లీచింగ్ క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపట్టాలి.... కమిషనర్ అరుణశ్రీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛమైన రక్షిత మ%శీ%చినీటిని సరఫరా చేయడానికై బ్లీచింగ్ , క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపడుతుం డడంతో పాటు నియమిత కాల వ్యవధిలో ఉపరితల జలాశయాలను శుభ్ర పరచాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ వివిధ డివిజన్ లను సందర్శించి నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ , వీధి దీపాల నిర్వహణ , పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు హెలిపాడ్ ట్యాంక్ , కృష్ణా నగర్ , మల్కాపూర్ , జంఘాల పల్లి , న్యూ పోరట్ పల్లి ప్రాంతాలలో పర్యటించారు. మురుగు నీటి కాలువలను , సి ఎస్ ఆర్ నిధులతో నిర్మిస్తున్న సి సి రోడ్డు పనులను పరిశీలించారు . స్థానికులు వీధి దీపాల సమస్యలను దృష్టికి తీసుకురాగా వెలగని వీధి దీపాలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ముప్పది తొమ్మిదవ డివిజన్ ప్రగతి నగర్ సందర్శించారు. పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న%శీ%దున ఇంధన%శీ% ఆదా చేయడానికి , నీటి వృధా ను అరికట్టడానికి పవర్ బోర్ స్థానంలో చేతి పంపు అమర్చాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఇ ఇ రామన్ , ఎ ఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థలో 100% పన్ను వసూలు కోసం స్పెషల్ డ్రైవ్



**జ్యోతి నగర్ ఎన్ టి పి స ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రత్యేకాధికారి , కమిషనర్ ఆదేశాల మేరకు మొండి బకాయల వసూలుకు రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది . ఆర్థిక సంవత్సర%శీ% ముగిసే లోగా వంద శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్ని సానిటేషన్ వాహనాలకు మైక్ లు బిగించి వాడ వాడ లా అనౌన్స్ మెంట్ చేస్తున్నారు. ఇప్పటికే బకాయదారులకు రెడ్ నోటీసులు జారీ చేశారు . టాప్ టెన్ బకాయదారులకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయగా ఏళ్ల తరబడి మొండిగా వున్న బకాయలు కొంత మేరకు వసూళ్లు కాగా మరి కొందరు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. పన్ను వసూళ్ల పురోగతిని కమిషనర్ నిత్యం సమీక్షిస్తున్నారు . రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వార్డు అధికారులను , సహాయక సిబ్బందిని చైతన్య పరుస్తూ బకాయదారుల జాబితాలో ముందు వరసలో ఉన్న వారి వద్దకు స్వయంగా వెళ్ళి కలుస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి వార్డు అధికారి తన విధి నిర్వహణలో భాగంగా తమకు కేటాయించిన డివిజన్ లో ఉన్న పది మంది భారీ బకాయదారులను సంప్రదిస్తూ పన్ను చెల్లించేలా ప్రోత్సహించాలని కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వార్డు అధికారులకు రోజు వారీ లక్ష్యం విధించారు. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో ఆస్తి పన్నుచెల్లించే సౌలభ్యం పై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆన్ లైన్ లో ఆస్తి పన్ను వసూళ్లుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న హ్యాండ్ హెల్డ్ యంత్రాలకు తోడుగా మరో 15 ఆధునిక యంత్రాలను కొత్తగా తెప్పిస్తున్నారు. బిల్ కలెక్టర్ వద్ద , ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో, డిజిటల్ పద్ధతిలో , నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లో పన్ను మొత్తం చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జె . అరుణ శ్రీ కోరారు.

## రోడ్డు మార్గం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేసిన ప్రేమావతిపేట వాసులు



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 17/ అక్షరం న్యూస్:**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమాభిపేట్ నుంచి అగ్రికల్చర్ యూనివర్సిటీలోకి వెళ్లేదారిని యూనివర్సిటీ అధికారులు మూసివేయడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ చూపి బీసీ సహకారంతో దారిని వదిలేలా చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రేమావతి పేట నుంచి అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు మూసివేయడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే స్పందించి యూనివర్సిటీ విసితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అందులో భాగంగా వీసీ కనీసం 6 ఫీట్ల రోడ్డు వదలాలని, అక్కడే గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు వేయడానికి అనుమతి ఇవ్వడంతో ప్రజలు ఎమ్మెల్యేకు విసికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 24వ జాతీయ కరాటే, కుంఫు పోటీలలో

**-రెండు బంగారు, 3 కాంస్య పతకాలు సాధించిన న్యూ కాకతీయ విద్యార్థులు**

**-కరస్పాండెంట్ టి.రవి కుమార్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోనారాయణ పేట జిల్లాలో జరిగినటువంటి 24వ జాతీయ కరాటే, కుంఫు ఛాంపియన్స్ 2025 పోటీలలో అయిజ పట్టణంలోని న్యూ కాకతీయ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అసమాన ప్రతిభ కనపర్చి రెండు బంగారు పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించారని కరస్పాండెంట్ టి రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో మా పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించి మరెన్నో పతకాలు సాధిస్తారని తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలు వారి ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి దోహద పడుతాయని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులు జి.శివ, టి.అఖిల్, హరూన్, శ్రీనివాసులు, అనీష్ లను కరస్పాండెంట్ రవి కుమార్ శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు అర్షాద్, వరుణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌధ కు తరలి రండి.. మల్యాలపల్లి సబ్ స్టేషన్‌లో పోస్టర్ ఆవిష్కరణ

**టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఫిబ్రవరి 17: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది అర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని టివిఏసి ఆధ్వర్యంలో ఈ నెల 20 న తలపెట్టిన చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం రామగుండం మల్యాలపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ ఆర్టీజన్ కార్మికులతో కల్సి చలో విద్యుత్ సౌధ వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తూ అందరికీ వెలుగును అందిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల జీవి తాలు ఉద్యోగ భద్రత లేక ఆవేదన లో ఉన్నారని ఆవేదన చెందారు. విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం,జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులని ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో అర్టిజన్ కార్మికులకు అధికారంలోకి వెంటనే ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ముఖ్య మంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. 20వేల మంది ఆర్టీజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 20వ తేదీన విద్యుత్ సౌధ వద్ద సిఎండికి వేలాది మందితో మెమొరాడం కూడా ఇవ్వడం జరుగుతుంది. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయక పోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవుల మహేష్, సందీప్, జి. కిరణ్, ఏ.శ్యామ్, ఆంజద్,ప్రసాద్, నాగ రాజు, కృష్ణ,జి .శ్రీను, డి రవి,కే.శ్రీను,ఎన్.శంకర్, సాంబ, నర్సయ్య, కుమార్ ,ప్రసాద్, నాగరాజు సత్తయ్య, కే నాగరాజు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో అంబరాన్నింటిన కేసీఆర్ జన్మదిన సంబరాలు

**-విజయవంతమైన రక్తదాన శిబిరంబి71 యూనిట్లు రక్తం సేకరణ**

**-బిఆర్ఎస్ యువజన మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమం**

**-ముఖ్యతిథులుగా హాజరైన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**

**-అలంపూర్ ఎంఎల్ఏ విజయుడు -సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు**

**అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్ కిషోర్ -జోగులాంబ దేవాలయం మాజీ ఛైర్మెన్ రవి ప్రకాష్ గౌడ్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి17/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం నా మండల సమీపంలో ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్యే విజయుడు స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆదేశానుసారం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ కిషోర్,మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు సహకారంతోజోగులాంబ గద్వాల జిల్లా యువజన నాయకులు రామక్రిష్ణ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ మల్లికార్జున్ వాళ్ళ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని ఐజ పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా మాట్లాడుతూ కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కెసిఆర్ తెలంగాణ ను విశ్వఖ్యాతి గా నిలబెట్టిన వ్యక్తి అని అన్నారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందింది అని గొప్ప సీఎంని తెలంగాణ సమాజం కోల్పోయి నేడు అందరు బాధపడుతున్నారు అని త్వరలోనే మళ్ళీ కేసీఆర్ సిఎం కావాలని ప్రజలు వెయ్యి కళ్ళతో చూస్తున్నారని తెలిపారు. అనంతరం స్వచ్ఛంధ రక్తదాన కార్యక్రమానికి యువజన నాయకులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేశారని, 71 యూనిట్స్ రక్తనిది సేకరించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల మాజీ జెడ్పిటిసి చిన్న హనుమంతు మాజీ ఎంపీపీ ప్రహ్లాద్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, వావిలాల రంగారెడ్డి,మల్లి కార్జున్ రెడ్డి,ఉమేష్ గౌడ, భద్రయ్య ,శ్రీనివాస్ గౌడ్ భారత్ రెడ్డి,బిఆర్ఎస్ యువజన విభాగం చిన్న యాదవ్,దగ్గుపాటి తిరమల్, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు తుప్పత్రాల వీరేష్ ,టిఫిన్ సెంటర్ అంజి,అశ్వ మరెన్న,బిఆర్ఎస్ యువజన తాలూకా నాయకులు వాల్మీకి బోయ సత్యం,కుర్వ వీరేష్, రామాంజి, తిమ్మప్ప,మండల నాయకులు మద్దిలేటి వీరేశ్, గోనారం హనుమంతు,వీరన్న, బ్రహ్మయ్య,బిఆర్ఎస్వి తాలూకా నాయకులు యం వీరేష్,అనిల్,సందీప్,ప్రదీప్, మోహన్ గౌడ్, రామక్రిష్ణ గౌడ్,అశ్వ పెద్దయ్య, మండల నాయకులు వజేంద్ర,నరేష్,ప్రదీప్ తదితరుల పాల్గొన్నారు

## ఆ భగవంతుడు ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 17/ అక్షరం న్యూస్:**

ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆనందంగా ఉండాలన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి తన ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీరుడు శేఖర్, కిస్మత్పూర్ గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 17/ అక్షరం న్యూస్:**







తెలంగాణను దేశంలోనేఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అని మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా ఆరాధన హెూమ్స్ లో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు పండ్లు రైస్ బ్యాగ్స్ చెట్లను నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కేసీఆర్ అనేలా ఎక్కువ కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన నేతగా, కొత్త రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు,కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కట్టించి రాష్ట్ర ప్రజలకు సాగునీరు, తాగు నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడిగా కెసిఆర్ పేరు గడించారన్నారు. రైతు బంధు పథకంతో రైతులకు పెట్టుబడి సాయం రైతు భీమా వంటి పథకాలు తీసుకువచ్చి రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణ మార్చిన మాజీ సీఎం కేసీఆర్ యావత్‌తెలంగాణ ప్రజలు కొరుకుంటున్నారని, మళ్ళీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. జనహృదయ నేత నిండు నూరేళ్లు జీవించాలని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డిని గెలిపించండి.. మంత్రి శ్రీధర్ బాబు పిలుపు






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉమ్మడి నాలుగు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున గెలిపించాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఎఫ్ సి ఐ గౌతమి నగర్ లోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సాధించిందని అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నామని నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీ సానుకూల దృక్పథంతో ఉందని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీ అమలు దిశగా ముందుకు పోతున్నామని, ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల వైఖరి తో అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుందని చెప్పారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అభ్యర్థి విజయం కోసం కష్టపడాలని సూచించారు. ఈ సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరు లక్ష్మణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాజీ మేయర్ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తిప్పారపు శ్రీనివాస్ పెద్దెల్లి ప్రకాష్ అసిఫ్ పాషా కొలను కవితా రెడ్డి జాలి రాజమణి అనిత చౌదరి పాత పెల్లి ఎల్లయ్య అడ్డాల రామస్వామి బాల అంకుష్ బెంద్రం రాజిరెడ్డి కిషన్ నాయక్ కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహణ

మద్నూర్ /ఫిబ్రవరి 17ం
(అక్షరం న్యూస్ - కామారెడ్డి )



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా బి. ఆర్. ఎస్. శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, ప్రధాన కార్యదర్శి గోవింద్ ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టిన వేడుకలు నిర్వహిచారు. గోవింద్ ఇంట్లో బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నిజమోద్దీన్, ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా గృహ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. గోవింద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు అన్ని వర్గాల అభివృద్ధి తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని విద్య హాబ్ గా మార్చి పేద పిల్లలకు చేయూత అందించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యం తో జీవించాలని కోరారు. కేసిఆర్ పాలనకు రాష్ట్ర ప్రజలు ఋణ పడి ఉండటం జరుగుతుందని తెలిపారు. పుట్టిన వేడుక కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, ప్రధాన కార్యదర్శి గోవింద్, యుత్ మండల అధ్యక్షులు సచిన్ పటేల్ , కాశినాథ్ పటేల్ (సోముర్ -మాజీ సర్పంచ్ ) మాజీ సర్పంచ్ నిజమోద్దీన్, యం. కె. పటేల్ (షేకపూర్ -మాజీ సర్పంచ్ ), అబ్దుల్ పటేల్, గఫ్ఫార్ పటేల్(చిన్న శక్కర్గ - మాజీ సర్పంచ్ ) , యునుస్, సంతోష్ పటేల్, రాజేశ్వర్ గౌడ్, గంగన్న, విజ్జు సెట్, కిషన్ (మేస్త్రి ), కంచిన్ వార్ రవి, దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:



తెలంగాణ రాష్ట్ర ప్రథమ మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలప్రజలు ఆనందంగా ఉన్నారని బీఆర్ఎస పార్టీ సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా రామగిరి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ టీబీజీకేఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు కంటనీరే మిగిల్చిందన్నారు. పదేండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉన్నారని, ఈనాడు మళ్లీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల కష్టాలు, బాధలు తెలిసిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని, ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యాయులు నాగేలి సాంబయ్య,మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఆశా కుమారి, మాజీ వైస్ ఎంపీపీ కాపురాబోయిన శ్రీదేవి,మాజీ ఎంపీటీసీ దర్ముల రాజా సంపత్,గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, బత్తిని ప్రశాంత్, నాయకులు. గౌతమ్ శంకరయ్య,అసం తిరుపతి, దేవా శ్రీనివాస్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీను, యాకుబ్, కాటా అనిల్, కుమార్ యాదవ్,ఉదయ్,మైదం సతీష్, గుండం రవి, మహిళలు మైదం స్వప్న, అశ్విని, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణకు అధికారులకు వినతి పత్రం...




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 17 (అక్షరంన్యూస్)
తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో ఇటీవల ఏర్పాటు చేసిన వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ అనుమతులకు సోమవారం తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్, పంచాయతీ ఈవో కు వినతి పత్రం అందించారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి వాజ్పేయి అని అలాంటి మహానుభావుడు విగ్రహం ఏర్పాటుకు పూర్తి సాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సంగీతం సాయిచంద్, రాయల రమేష్, చౌద నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చిన్న శక్కర్గ లో హనుమాన్ మందిరం ఫిబ్రవరి 21న ప్రారంభోత్సవం



మద్నూర్ /ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )
కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలం చిన్న శక్కర్గ గ్రామంలో హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. ఈ మందిరం ఫిబ్రవరి 21 తేదీన శ్రీ శ్రీ 108 మల్లికార్జున్ శివాచార్య మహారాజ్ (కథగావ్) ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం ప్రారంభోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభోత్స కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మహారాజ్ యొక్క సంభాషణలు, కీర్తనలు, పూజలు, రాత్రి సమయం 9గంటల నుండి 11 గంటల వరకు సంగయప్ప అప్ప కంటాలి మహారాజ్ యొక్క కీర్తనాలు, రాత్రి 11 గంటల నుండి బారుడ్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ హనుమాన్ మందిర ప్రారంభోత్సవానికి వచ్చే భక్తులకు మందిరం కమిటీ సభ్యులు అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించి భక్తిని చాటుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు కలిసి కట్టుగా భిన్నత్వంలో ఏకత్వం ఏర్పడే విధంగా మందిర ముస్తాబుకు సమయం కేటాయించి దెగ్గరగా ఉండి పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన... మున్నూరు కాపు నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 17 (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం అన్నారుగ్షుడెం గ్రామానికి చెందిన కోసూరి యాలాద్రి , ఉంగరాల వెంకటేశ్వరరావు ల కుమారుల నిశ్చితార్థ వేడుక వైరా శబరి కళ్యాణ మండపం నందు జరిగింది..ఈ శుభ కార్యక్రమంకు హజరయ్యి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్నూరు కాపు రాష్ట కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, గోవిందు శ్రీనివాసరావు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి , నల్లమోతు కోటయ్య తదితరులు పాల్గొన్నారు..

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు ఆర్థికసహాయం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 17 (అక్షరంన్యూస్)
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో వైరా శాంతి నగర్ కు చెందిన కొమ్ము శ్రీనివాస్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు లయన్ ఉంద్రు శ్యామ్ బాబు సహకారం తో నిత్యావసర వస్తువులు మరియు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమములోడిజెఎస్ లయన్ లగడపాటి ప్రభాకరరావు మాట్లాడుతా పేదలను ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమము లో



ప్రెసిడెంట్ శ్రీకాంత్ తోటకూర గంగవరపు కిషన్ వుయ్యూరు రామకృష్ణ కోమ్ము విజయ్ పాల్గొన్నారు.

# ఉద్యమ సూర్యుడు కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన..మాజీ ఎంపీ నామ

**తెలంగాణ దశ, దిశను ప్రపంచానికి చాటిన దార్శనికుడు కేసీఆర్ .. మాజీ ఎంపీ నామ**

**స్వ రాష్ట్ర కలను సాకారం చేసి..అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ను ఆదర్శంగా చూపిన ధీశాలి కేసీఆర్ - మాజీ ఎంపీ నామ**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)
70 ఏండ్ల తెలంగాణ స్వ రాష్ట్ర కలను నిజం చేసి, సాదించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపి మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తెలంగాణ రాష్ట్ర విధాత కెసిఆర్ కు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సారధి, స్వరాష్ట్ర సాధకుడు, అభివృద్ధి కాముకుడు, బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగించిన ఉద్యమంలో కేసీఆర్ గారు చూపిన పట్టుదల, సమర్థ నాయకత్వం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, ఆయన పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో విశేష అభివృద్ధిని సాధించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు వేదికల నిర్మాణం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్ట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరిత హారం, ప్రభుత్వ దవాఖానల ఆధునీకరణ, కంటి వెలుగు వంటి అనేక పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి కొనసాగిందన్నారు. వందేళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం పది ఏండ్లల్లో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు.



కేసీఆర్ పుట్టిన రోజు శుభ సందర్భంలో ఆయనకు ఆయురారోగ్యాలతో, ఆనందంతో పాటు మునుముందు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షిస్తున్నా అని నామ తెలిపారు.

# మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయండి ...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 17 (అక్షరంన్యూస్)



తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో గోపాలపేట గ్రామంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు రైతుల సమస్యలపై మాట్లాడుతూ మిరప రైతులు అనేక చీడ పీడలకు వ్యయప్రయాసులకు ప్రకృతి వైపరీత్యాలకు ఎదుర్కొని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఖమ్మం జిల్లాలో ఇప్పటికే అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అనేకమంది అప్పుల బాధతో తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణిస్తున్నారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఒక్కో ఎకరానికి రెండు లక్షల యాభై వేలకు పైగా ఖర్చు అవుతుందని సంవత్సరం దిగుబడి తగ్గింది మార్కెట్లో ధర కంటాకు 13000 మాత్రమే ఉందని ఒక్క ఎకరానికి లక్ష రూపాయలుకు పైగా నష్టం వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మార్క్ఫెడ్ నాఫెడ్ ద్వారా క్వింటా మిర్చి 25 వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 18 తేదీన ఉదయం 9 గంటలకు ఖమ్మం గ్రైండ్ మార్కెట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ధర్నాకు పార్టీ శ్రేణులు రైతులు అందరూ కృషి చేయాలని మిరప రైతులకు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పెరసాల వెంకటయ్య దొడ్డి పిన్ని నాగేశ్వరరావు కొమ్మూరి గోపాలరావు పెరసాని సత్యనారాయణ చెరుకుమళ్ళ వెంకటయ్య అమర్ నేను సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యల్లంకి సత్యనారాయణ

**ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)
జూలూరుపాడు మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి నాయకులకు కేక్ తినిపించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు లాంగ్ లీవ్ కెసిఆర్ అంటు నినాదాలతో ఘనంగా పుట్టినరోజు వేడుకలు.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో సాయిబాబా గుడి ఆలయంలో కేసీఆర్ పేరు మీద ప్రత్యేక నిర్వహించి, అనంతరం యల్లంకి సత్యనారాయణ నివాసం వద్ద ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి నాటడం జరిగింది,ఈ సందర్భంగా లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలతో ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లు, రెడ్డిబోయిన రాము, భూక్యా జోహార్ లాల్, మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, మాజీ ఎంపీటీసీలు వాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఈసాల వేంకటేశ్వర్లు, భూక్యా రాములు, బాణోత్ హరిలాల్, వాంకుడోత్ వెంకన్న, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్ధిబోయిన పుల్లారావు, బాణోత్ శంకర్, బాణోత్ చందర్, బానోత్ బిక్కు, తాళ్లూరి రామారావు, పుల్లయ్య, హనుమంతు, శేషగిరి తదితర పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కరీంనగర్/చిగురుమామిడి/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు 2001-02 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి మిత్ర బృందం 22వేలు, గ్రామానికి చెందిన స్నేహితులు 8వేలు మొత్తం కలిసి 30వేల రూపాయలను వారి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకుల తిరుపతి, కయ్యం వసంత,జంగా రజిత, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్
# ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మూడు తరాలు కొట్లాడినా నెరవేరని ఆకాంక్ష... మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష...ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షనుతన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్ ... సాధించిన తెలంగాణను పదేళ్ల పాటు అనితర సాధ్యంగా పాలించారని ప్రపంచ చరిత్ర అరుదైన మహనాయకులు కేసీఆర్‌ని వారి జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో లో 71 మంది రక్తదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సత్కారం చేశారు. ఈశ్వర కృష ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. జయదుర్గదేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కోట్ల గొంతుకలనుఏకంజేస ి సబ్బండ వర్గాలను జట్టుకట్టి దాస్య శృంఖలాలు తెంపి విజయ బావుటా ఎగరవేసారని ఆరవై ఎళ్ల అకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఎళ్ల కేసీఆర్ పాలన లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. . రామగుండం మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో లో 71 మంది రక్తదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సత్కారం చేశారు. ఈశ్వర కృష ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్దానిక 37 వ డివిజన్ లో అంగన్ వాడి సెంటర్ కు కూలర్ అందించారు. జయదుర్గదేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ... కోట్లగొంతుకలను ఏకంజేసిసబ్బండవర్గాలను ట్టుకట్టిజిదాస్య శృంఖలాలు తెంపివిజయ బావుటా ఎగరవేసారని ఆరవై ఎళ్ల అకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఎళ్ల కేసీఆర్ పాలన లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దని, అన్నివర్గాల ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని చావుకు ఎదురెళ్లి పోరాటం చేసిన యోధుడు కేసీఆర్ అన్నారు. రైతుబంధు, తెలంగాణ బాపు కేసీఆర్ గారు నిండు నూరేళు ళ ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మూల విజయ రెడ్డి బాదె అంజలి పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ పి.టి స్వామి గోపు అయిలయ్య యాదవ్ కుమ్మరి శ్రీనివాస్ నడిపెల్లి మురళీధర్ రావు అచ్చే వేణు చల్లా రవీందర్ రెడ్డి మెతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ రాకం వేణు దొమ్మెటీ వాసు ఇరుగురాళ్ల శ్రావన్ బండారి ప్రవీన్ కొడి రామకృష్ణ బచ్చాల రాములు వడ్లకొండ మహేందర్ ఆవునూరి వెంకటేష్ చింటూ యాసర్ల తిమ్మెతి ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు కేసీఆర్ జన్మదినం వేళ వినూత్న సేవ... వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు..రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌రి జన్మదినం సందర్భంగా వినూత్నంగా సేవ కార్యక్రమాలు చేపట్టి వండర్ బుక్ వరల్డ్ రికార్డు సోంతం చేసుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేసీఆర్ 71 వ జన్మదినం సందర్భంగా మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో 71 మందితో రక్తదాన శిబిరం చేపట్టారు. అధే విధంగా71 మెక్కలు పంపిణీ చేసీ 71 మందికి సింగరేణి రిటైడ్ కార్మికులను సత్కారించాగా వండర్ బుక్ రికార్డు చోటు సాధించినట్లు ప్రకటించారు. ఈ రికార్డు ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్ నుండి అందుకున్నారు.







## కేసీఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ..

### బికారణజన్ముడంటూ వీర అభిమానులు ప్రశంసలు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో 71 వ జన్మదినాన్ని జరుపుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాజకీయ నాయకులు, ప్రముఖులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, వీరఅభిమానులు కెసిఆర్ కు తమ బెస్ట్ విషెస్ తెలియజేశారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కనగర్తి
## పాఠశాల విద్యార్థులు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)**

వికారాబాద్ వేదికగా జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీల కు ఓదెల మండలం కనగర్తి. దాసరి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన దామ రిషి చరని,పెండెం కావ్య శ్రీ, బండ తిరుమల, రాయిల్ల బాలరాజు లు ఎంపికైనట్లు ఓదెల ఎంఈఓ వై రమేష్ పత్రికా ప్రకటన లో తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి అరహత సాధించిన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాగం మొండయ్య మరియు ఉపాధ్యాయ బృందం పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## రత్నాపూర్‌లో డీపీఓ
## వీర బుచ్చయ్య పర్యటన



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ లో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వీర బుచ్చయ్య పర్యటించారు. గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీకి వెళ్లి మొక్కల పెంపకమును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను 100% పూర్తి చేయాలని ఆదేశించారు. పచ్చదనము పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. ఈయన వెంట పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## ఫిర్యాదిదారుల వద్దకు వచ్చి
## ఫిర్యాదులు స్వీకరించిన సీపీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం రామగుండం కమీషనరేట్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తు లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## తెలంగాణ విముక్తిదాతకు ఘనంగా
## జన్మదిన వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ విముక్తి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి కేకు కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదేండ్ల పాలన ఒక సర్వ యుగం రైతన్నలను రాజు చేసిన రైతుబంధువు, అయ్యాడని రైతు బీమా తో రైతులకు భీమవయ్యావు, అని అన్నారు బీడు వారిన భూములలో జలసిరులను కురిపించిన భగీరథుడవు, అని విరామం లేకుండా విద్యుత్తు వెలుగులను అందించిన చంద్రుడవు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పెళ్లికూతుర్ల ముఖాలపై చిరునవ్వు, ఆసరా పింఛన్ తో అవ్వ తాతలను ఆదుకున్న మా ఇంటి పెద్ద కొడుకువు, అయ్యావని అన్నారు తెలంగాణ సమాజం కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని రావాలంటూ, ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలో రమేష్,నాయకులు బోయ సదానందం పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుద్దె కుమారస్వామి, ఓదెల మల్లికార్జున దేవస్థానం మాజీ డైరెక్టర్ డాక్టర్ సతీష్, ఓదెల మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమారస్వామి, సీనియర్ నాయకులు బుద్దె పోశెట్టి, ఓదెల మల్లికార్జున దేవస్థానం మాజీ డైరెక్టర్ చింతం వెంకటస్వామి, మాజీ వార్డ్ మెంబర్ బియ్యాల ఐలయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు రాచర్ల కుమార్, బోడకుంట బాలరాజు, మార్క రమేష్, గడ్డం శ్యామ్, సూత్రాల శ్రావణ్, ఉజ్జెతుల శంకర్ పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సంక్షేమానికి
# ఏర్పాటు చేయాలని వినతి పత్రం



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)**

జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు ని మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ని , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ బానుప్రసాద్ ని , ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోరెస్ నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలని కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి , పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల పూర్తి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వేల మంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేశారని గుర్తు చేశారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం , బత్తుల శంకర్ , కందుల సదాశివ , రౌతు సందీప్ , కాంగ్రెస్ నాయకులు , ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు...

## మనతెలుగు



కర్పూరంలా హారతులనివ్వాలి
కొవ్వొత్తిలా కాంతులచిందాలి
సూర్యునిలా ప్రకాశించాలి
చంద్రునిలా వెన్నెలచల్లాలి

దీపంలా ప్రభవించాలి
తారకలా తళతళలాడాలి
మెరుపులా వెలుగులుచిమ్మాలి
హరివిల్లులా రంగులుచూపాలి

శిశువులా మురిపించాలి
అమ్మలా లాలించాలి
పువ్వులా వికసించాలి
నవ్వులా సంతసపరచాలి

వానలా చినుకలుచల్లాలి
తేనెలా పలుకులుచిందాలి
రాస్తే రమ్యత ఉండాలి
పాడితే శ్రావ్యత ఉండాలి

కూరిస్తే లయబద్ధత ఉండాలి
పఠిస్తే ప్రాముఖ్యత ఉండాలి
తెలుగు తేటగుండాలి
వెలుగు చిమ్ముతుండాలి

తెలుగుకు వందనాలు
తెలుగోళ్ళకు అభివందనాలు
మనకవులకు స్వాగతము
మనకవితలకు అగ్రతాంబూలము
గుండ్లపల్లిరాజేంద్రప్రసాద్, భాగ్యనగరం

# ముస్తాబాద్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -17(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ముస్తాబాద్ శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేసారు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి కోరుకున్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, పార్టీ నాయకులు చెవులు మల్లేశం, మాజీ ఏ ఎం సి చైర్మన్ యాది మల్లేశం, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మహిళా నాయకురాలు డబ్బేడ రేణుక ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, సడిమేల ఎల్లం, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆనంద్ రావు, కంచం నర్సింలు, స్వామి, శ్రీనివాస్ ముక్క మల్లయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్, బద్దిపడిగే నందు,మీడిదొడ్డి యాదగిరి రాజు వెంకటేష్,మల్లేశం పార్టీ నాయకులు పుల్లూరు శ్రీనివాస్,కొండా శ్రీనివాస్ గూడూరి భరత్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా యాలాల మల్లన్న జాతర



**కరీంనగర్ /చిగురుమామిడి /ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో యాలాల మల్లన్న స్వామి జాతర సోమవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు .భక్తులకు కొంగుబంగారమైన శ్రీ యాలాల మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తు బారులు తీరారు. కోరిన కోరికలు తీర్చే కోర మీసాల స్వామి దర్శనం తో పాటు భక్తులు బోనం చెల్లించి పట్నాలు వేసి మొక్కులు అప్పజెప్పడం జరిగింది .జాతరలో యాదవులు గత రెండు మూడు రోజులుగా అన్ని ఏర్పాట్ల తోపాటు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా యాదవులు భక్తులు శివసత్తులు పూనాకాలతో ఒగ్గు కళాకారులచే పట్నాలతో స్వామివారి జాతరను విజయవంతంగా నిర్వహించారు మొట్టమొదలు యాలాల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న తర్వాతనే కొమురవెల్లి అయినవోలు వెళ్లడం ఆనవైతిగా వస్తుంది ఈ యాలాల మల్లికార్జున స్వామి రెండు జిల్లాల సరిహద్దులు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ నారాయణపూర్ గ్రామాల సరిహద్దుల్లో స్వామి వారు వేలవడం జరిగింది జాతరకు ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులుగుణుకులపల్లి, విజయనగర్ కాలనీ నారాయణపూర్, ఇందుర్తి తదితర ప్రాంతాలతో పాటు హుస్నాబాద్ కరీంనగర్ సిద్దిపేట హైదరాబాద్ నుండి పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నరు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ పోతర వేణి బాలయ్య యాదవ సంఘం అధ్యక్షులు పోతరవేణి మహేష్, మాజీ అధ్యక్షులు కొమురయ్య, భక్తులు తదితరులు ఉన్నారు.



# కులగణన రీ సర్వే నిర్వహించాలి..

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17( అక్షరంన్యూస్)**

ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ను రీ సర్వే చేయాలని అసంఘం రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ... ప్రభుత్వం మున్నూరుకాపు జనాభా ను తక్కువ శాతంగా చూపించడం పట్ల మున్నూరుకాపు జనాభా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అసహనం వ్యక్తం చేశారు. 42 శాతంగా ఉన్న మున్నూరుకాపు జనాభాను మూడున్నర శాతంగా చూపంచడం తో మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కుల జనాభా ను తక్కువగా చూపించడంతో మాకు రాజకీయంగా,విద్య, రిజర్వేషన్ పరంగా వచ్చే సంక్షేమ ఫలాలు మాకు దూరం కానున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే కులగణన సర్వేను రీ సర్వే చేయించి మున్నూరుకాపు జనాభాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా ఆత్మగౌరవాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,సీనియర్ నాయకులు గూడపనేని నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## తమలపాకుతో తమాషాలు కాదు..

### తల్లిలా మేలు,క్యాన్సర్ ని కూడా అడ్డుకుంటుంది!



తమలపాకులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండే తమలపాకుల్లో విటమిన్ సి, నియాసిన్, కెరోటిన్, కాల్షియం, రిబోఫ్లావిన్, థయామిన్ వంటి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ మోత్తంలో కొవ్వులు ఉంటాయి. తమలపాకు ఔషధం లాంటిది. ఔషధాల మాదిరిగానే దీనిని మితంగా వాడుకోవాలి. తమలపాకులతో లభించే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూడండి. తమలపాకుతో ప్రయోజనాలివే –తమలపాకులు యాంటీఆక్సిడెంట్, యాంటీ మ్యూటాజెనిక్, యాంటీ ప్రొలిఫెరేటివ్ యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. క్యాన్సర్ ను అడ్డుకోవడంలో ఇవి సహాయపడతాయి. "మీ శరీరంలో ఈ మార్పులు కనబడితే క్యాన్సర్ వచ్చినట్లే..99 శాతం మందికి తెలియనది ఇదే" –చాలా మందికి భోజనం చేసిన తర్వాత పాన్ తినడం అలవాటు. తమలపాకు నమలడం వల్ల జీర్ణక్రియతోపాటు రక్త ప్రసరణ మెరుగుపడుతుందట. ఇందులో ఉండే విటమిన్లు, పోషకాలు ప్రేగులను క్లీన్ చేస్తాయి. –బరువు తగ్గడంలో తమలపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది. –తమలపాకులు నోటి దుర్వాసనను కూడా దూరం చేస్తాయి. చిగుళ్ల నుంచి వచ్చే బ్లీడింగ్ ఆపి దంతాలను దృఢపరిచే గుణం కలిగి ఉంటది. "ఉదయం నిద్ర లేవగానే ఈ సంకేతాలు కనిపిస్తే..మీకు డయాబెటిస్ ఉన్నట్లే!" %ూాంజవతీఅంవఎవత్% –జీర్ణవ్యవస్థకు ఆకుకూరలు ఎలా మేలు చేస్తాయో తమలపాకులు కూడా అంతే పనిచేస్తాయి. –ఎముకల దృఢత్వానికి తోడ్పడే కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి తమలపాకులో పుష్కలంగా ఉన్నాయి. –తమలపాకులను నమలడం వల్ల డిప్రెషన్ నుంచి కూడా బయటపడవచ్చు. "బడ్జెట్‌లో అతిపెద్ద శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం.. ఇకపై వారికి అన్నీ ఫ్రీ" –తమలపాకులు నమలడం వల్ల ఆకలి ప్రతిరోజూ తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దచేసి నీళ్లతో తీసుకుంటే బోధకాలు వ్యాధి నుంచి ఉపశమనం –చర్మంపై అలర్జీ, దురద మొదలైన సమస్యలను తగ్గిస్తాయి. –గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో తమలపాకులు ఎంతో మేలు చేస్తాయి. ఛాతీలో నొప్పి, గుండెలో మంట వంటి సమస్యలతో బాధపడుతున్నావారు తమలపాకుల రసాన్ని తాగితే ఉపశమనం లభిస్తుంది. –తమలపాకును తొడిమతో సహా తింటే మహిళల్లో వంధ్యత్వం వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సంతానం కోసం ప్రయత్నించేవారు తొడిమ తొలగించి వాడుకోవాలి. –వెన్నునొప్పితో బాధపడేవారు తమలపాకులకు కొద్దిగా నూనె రాసి, నొప్పి ఉన్న చోట మర్దన చేస్తే నొప్పి నుంచి ఉపశమం దొరుకుతుంది. –బాలింతల రొమ్ముల్లో కొన్నిసార్లు పాలు గడ్డకట్టుకుపోతుంటాయి. దాని వల్ల భరించలేని నొప్పి ఉంటుంది. ఆ సమయంలో తమలపాకులను కొద్దిగా వేడి చేసి ఛాతిపైన ఉంచితే ఉపశమనం లభిస్తుంది. –గాయాలు మానడానికి కూడా తమలపాకులు ఉపయోగిస్తారు. తమలపాకుల రసాన్ని గాయంపై రాసి, దానిపై మరో తమలపాకుని పెట్టి కట్టు కడతారు.

## బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం వల్ల బరువు పెరుగుతారా?..

### ఇలాంటి ప్రమాదకర సమస్యలు కూడా



చాలా మంది ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ లేదా దోశ తింటూ ఉంటారు. అయితే కొందరు ఫిట్ చాలెంజర్స్ ఉదయాన్నే ఇడ్లీ, దోశ తినడం వలన బరువు పెరుగుతారని చెబుతుంటారు. అందుకోసం దోశ, ఇడ్లీ తినడం మర్చిపోతుంటారు. అయితే అసలు ఇడ్లీలు, దోశ తినడం వలన నిజంగానే బరువు పెరుగుతారా? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారు? బరువు పెరగకుండా ఉండాలంటే ఎంత మొత్తంలో ఇడ్లీ, దోశ తినాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. మంచిదే కానీ.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం మంచిదే. వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, క్యాలరీలు ఉంటాయని, వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని చెబుతున్నారు. వీటిని తినడం ఆరోగ్యానికి మంచిదేనని సూచిస్తున్నారు. అయితే వీటిని చేసుకునేందుకు ఇందులో వినియోగించే నూనె, చట్నీల్లో వినియోగించే మసాలాలు వలన బరువు పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. "మీ శరీరంలో ఈ మార్పులు కనబడితే క్యాన్సర్ వచ్చినట్లే..99 శాతం మందికి తెలియనది ఇదే" దోశ, ఇడ్లీల వల్ల బరువు పెరగడానికి గల కారణాలు: పిండి పదార్థాలు ఎక్కువగా ఉండటం: దోశ, ఇడ్లీలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించినప్పటికీ, ఎక్కువగా తీసుకోవడం వల్ల కొవ్వుగా మారుతాయి. "ఉదయం నిద్ర లేవగానే ఈ సంకేతాలు కనిపిస్తే..మీకు డయాబెటిస్ ఉన్నట్లే!" నూనె వినియోగం: దోశ వేయడానికి నూనె ఎక్కువగా వాడతారు. దీనివల్ల క్యాలరీలు పెరుగుతాయి. పరిమాణం: %ూాంజవతీఅంవఎవత్% దోశ, ఇడ్లీలు ఎంత పరిమాణంలో తింటున్నారనేది కూడా ముఖ్యమైనది. ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. "బడ్జెట్‌లో అతిపెద్ద శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం.. ఇకపై వారికి అన్నీ ఫ్రీ" దోశ, ఇడ్లీలను ఆరోగ్యకరంగా ఎలా తీసుకోవాలి: తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. నూనెను తక్కువగా ఉపయోగించాలి. కూరగాయలు, పప్పులు వంటి పోషక పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. దోశ పిండిలో రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలను కలపడం వల్ల పోషక విలువలు పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి సూచనలు దోశ, ఇడ్లీలకు బదులుగా ఉప్మా, పొంగల్, పెసరట్టు వంటి ఇతర ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ ఎంపికలను ఎంచుకోవచ్చు. వ్యాయామం చేయడం వల్ల బరువును నియంత్రించవచ్చు. డైటీషియన్ సలహా మేరకు ఆహారం తీసుకోవడం మంచిది.

# బ్రహ్మానందం కొడుక్కి కలిసిరాని నయా సాల్



బ్రహ్మానందం పెద్ద కొడుకు రాజా గౌతమ్ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నటుడిగా సినిమాల్లో చేస్తుంటే... చిన్న కొడుకు సిద్ధార్థ్ దర్శకత్వ శాఖలో రాణించేందుకు కృషి చేస్తున్నాడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం అత్యధిక చిత్రాలలో నటించిన హాస్యనటుడిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ చోటు దక్కించుకున్నారు. ఆయన పెద్ద కొడుకు రాజా గౌతమ్ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నటుడిగా సినిమాల్లో చేస్తుంటే.. చిన్న కొడుకు సిద్ధార్థ్ దర్శకత్వ శాఖలో రాణించేందుకు కృషి చేస్తున్నాడు. రాజా గౌతమ్ ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి కుమార్తె ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన మనవడికి అన్నీ వాళ్ళ తాత పోలికలే వచ్చాయని, సెల్ ఫోన్ లో ఫోటోలను అద్భుతంగా తీస్తుంటాడని బ్రహ్మానందం ఆ మధ్య అన్నారు. ఇదిలా ఉంటే... రాజా గౌతమ్ మాత్రం ఇరవై యేళ్ళు గడిచినా సరైన బ్రేక్ రాక ఇంకా తడబడుతూనే ఉన్నాడు. అప్పుడెప్పుడో 2004లో అతని మొదటి సినిమా 'పల్లకిలో పెళ్ళికూతురు' విడుదలైంది. డాన్స్ మాస్టర్ సుచిత్ర దర్శకురాలిగా పరిచయం అయిన ఈ మూవీకి కె. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. ఆ తర్వాత మాత్రం రాజా గౌతమ్ కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్ కే ప్రాధాన్యమిస్తూ వచ్చాడు. నటుడిగా అతనికి ఇందులో కొన్ని సినిమాలు పేరు తెచ్చిపెట్టినా కమర్షియల్ సక్సెస్ ను మాత్రం అందుకోలేకపోయాడు. ఈ యేడాది పరిస్థితి మరీ దారుణం. రాజా గౌతమ్ మూడేళ్ళ క్రితం చేసిన 'బ్రేక్ అవుట్' మూవీ థియేటర్ లో విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ యేడాది జనవరి 9న ఇది ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ అయ్యింది. అయితే... సినిమాలో అత్యధిక సమయం రాజా గౌతమ్ మాత్రమే ఉండటం.... మిగిలిన రెండు మూడు పాత్రలు జస్ట్ ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో ప్రేక్షకులు దీనిని ఎంజాయ్ చేయలేకపోయారు. ఈ సర్వైవల్ థ్రిల్లర్ ను సుబ్బు చెరుకూరి డైరెక్ట్ చేశాడు. ఇది సినిమాకు తక్కువ... షార్ట్ ఫిల్మ్ కు ఎక్కువ అన్నట్టుగా ఉంది. ఓటీటీ వీక్షకులు సైతం 'బ్రేక్ అవుట్' ను చూసి పెదవి విరిచారు. ఇదిలా ఉంటే... తాజాగా రాజా గౌతమ్ నటించిన 'బ్రహ్మ ఆనందం' మూవీ ఫిబ్రవరి 14న విడుదలైంది. దీన్ని హ్యాట్రిక్ మూవీస్ ప్రొడ్యూసర్ రాహుల్ యాదవ్ నక్కా నిర్మించాడు. ఈ మూవీతో ఆర్.వి.ఎస్. నిఖిల్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఇందులో బ్రహ్మానందం, రాజా గౌతమ్ తాతామనవళ్ళుగా నటించడం విశేషం. ఇతర ప్రధాన పాత్రలను 'వెన్నెల' కిశోర్ , తాళ్ళూరి రామేశ్వరి ప్రియా వడ్లమాని ఐశ్వర్య హొలక్కల్, సంపత్ రాజ్ రాజీవ్ కనకాల ) తదితరులు పోషించారు. చిత్రం ఏమంటే... భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. రాజా గౌతమ్ లోని నటుడిని ఎలివేట్ చేయడం కోసమే 'బ్రేక్ అవుట్','బ్రహ్మ ఆనందం' సినిమాలను తెరకెక్కించినట్టు ఉంది తప్ప... సగటు ప్రేక్షకుడిని ఆకట్టుకునే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. 'బ్రహ్మ ఆనందం'కు చక్కని స్పందన వస్తోందని బ్రహ్మానందం అండ్ టీమ్ చెబుతోంది కానీ అది కలెక్షన్ల రూపంలో కనిపించడం లేదు. మొత్తం మీద కొత్త సంవత్సరంలో వచ్చిన రాజా గౌతమ్ రెండు సినిమాలు అతని కెరీర్ ఎదుగుదలకు ఏ మాత్రం సహాయపడలేదు. మరి గౌతమ్ కెరీర్ ఊపందుకునేది ఎప్పుడో!?




'బాహుబలి , ట్రిపుల్ ఆర్ చిత్రాలతో జాతీయ స్థాయిలో సత్తా చాటిన దర్శక ధీరుడు రాజమౌళి పై బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ ఓ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. చిత్రం ఏమంటే... ఈ సినిమాలను హిందీలో పంపిణీ చేసింది కరణ్ జోహార్ కు చెందిన ధర్మా ప్రొడక్షన్సే! రాజమౌళినే కాదు... పనిలో పనిగా కరణ్ జోహార్... 'యానిమల్'దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ను, 'గదర్' దర్శకుడు అనిల్ శర్మ ను కూడా ఏకిపారేశాడు. అయితే... ఈ కోటింగ్ ను చాలా సుతిమెత్తగా వేశాడు. రాజమౌళి దర్శకత్వం వహించిన సినిమాలను చూస్తే... అందులో అసలు లాజిక్కే ఉండదని తేల్చేశాడు కరణ్ జోహార్. అలానే ఈ మధ్య వచ్చిన 'యానిమల్' సైతం అలాంటి సినిమానే అన్నాడు. ఇక అనిల్ శర్మ తెరకెక్కించిన 'గదర్', 'గదర్ -2' చిత్రాలైతే మరీ దారుణం అన్నాడు. ఓ వ్యక్తి బోర్ పంపుతో వెయ్యిమందిని ఎదుర్కోవడం అనేది ఈ సినిమాలో చూస్తామని, నిజ జీవితంలో ఇలాంటివి సాధ్యామా?అని ప్రశ్నించాడు. మళ్ళీ ఈ ప్రశ్నకు తనే సమాధానం చెబుతూ, 'దర్శకుడు అనిల్ శర్మ... సన్నీడియోల్ (మాత్రం అలా ఎదుర్కోగలడనే భావన ప్రేక్షకులకు కలిగేలా సినిమాను రూపొందించాడ'ని తెలిపాడు. సందీప్ రెడ్డి వంగకూ అప్లయ్ చేశాడు కరణ్ జోహార్. "ఈ ఇద్దరు దర్శకులు తీసిన సినిమాల్లోని సన్నివేశాలు సహజత్వానికి దూరంగా ఉంటాయి. అస్సలు లాజికల్ గా ఉండవు. కానీ తెరమీద ఆ సీన్స్ చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు ఆ విషయం అర్థం కాదు... దానిని పట్టించుకోకుండా ఆ సన్నివేశంలో మమేకమైపోతారు. దర్శకుడికి తాను రాసుకున్న సీన్స్ మీద కన్విక్షన్ ఉంటేనే ఇలాంటివి తీయగలడు, ప్రేక్షకులను మైమరిపించగలడు. ఈ ఇద్దరు దర్శకులలో ఆ క్రియేటివిటీ బాగా ఉంది. అందుకే వాళ్ళ సినిమాల్లో లాజిక్స్ కోసం జనాలు వెతకరు సరికదా వాటిని ఎంజాయ్ చేస్తూ ఘన విజయాలను కట్టబెడుతున్నారు" అంటూ ముక్తాయింపు ఇచ్చాడు. కరణ్ జోహార్ కామెంట్స్ విన్నవారికి ఆయన ఈ స్టార్ డైరెక్టర్స్ ను పొగుడుతున్నాడా? తిడుతున్నాడా? అనే సందేహం వచ్చి తీరుతుంది. అంతే కాదు... వీరు తీసిన సినిమాలను ఆదరిస్తున్న ప్రేక్షకుల గురించి కరణ్ జోహార్ ఏం చెప్పదలుచుకున్నాడు? అనే ప్రశ్న కూడా ఉదయిస్తుంది. ఏదేమైనా... కరణ్ జోహార్... రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా, అనిల్ శర్మపై చేసిన వ్యాఖ్యలు మాత్రం సోషల్ మీడియాలో సెగలు రేపుతున్నాయి.

# బాలకృష్ణ మిస్సయిన మల్టీస్టారర్స్



తెలుగునాట అసలు సిసలు మల్టీస్టారర్స్ అంటే యన్టీఆర్ -ఏయన్నార్ కాంబినేషన్ లోనూ, తరువాత శోభన్ బాబు - కృష్ణ కలయికలోనూ రూపొందాయని చెప్పొచ్చు. ఆ తరువాత సమాన స్థాయి కలిగిన స్టార్స్ ఎవ్వరూ తెలుగు చిత్రాల్లో కలసి నటించలేదు. దాదాపు 37 ఏళ్ళ తరువాత జూ.యన్టీఆర్ , రామ్ చరణ్ వంటి టాలీవుడ్ టాప్ స్టార్స్ కలసి నటించిన 'ట్రిపుల్ ఆర్'తోనే అసలైన మల్టీస్టారర్ వెలుగు చూసింది. అయితే ఒకానొక దశలో సూపర్ స్టార్ గా సాగుతున్న బాలకృష్ణ తనకు అన్ని విధాలా నాగార్జున పోటీదారుడు కావాలని కోరుకున్నారు. దాంతో కొందరు నిర్మాతలు బాలకృష్ణ- నాగార్జున కాంబోలో మల్టీస్టారర్ నిర్మించాలనీ ఆశించారు. ముఖ్యంగా 'గుండమ్మ కథ'ను రీమేక్ చేయాలని భావించారు. అయితే ఎందువల్లో అది కార్యరూపం దాల్చలేదు. కారణాలు ఏవైనా చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తరంలో ఎవరూ మరొకరితో కలసి నటించలేదు. అంతే కాదు తమ తరువాతి తరం స్టార్స్ తోనూ చిరంజీవి, బాలకృష్ణ కలసి నటించక పోవడం గమనార్హం! వెంకటేశ్ మాత్రం మహేశ్ తో కలసి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'లో నటించారు. సినిమా టికెట్లుఅదలా ఉంచితే బాలకృష్ణతోనూ మహేశ్ బాబు నటించే ఓ సినిమాకు ప్రయత్నాలు సాగాయట! ఆ ట్రయల్స్ వేసింది మరెవరోకాదు మహేశ్ కు 'పోకిరి'తో ఇండస్ట్రీ హిట్ అందించిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్. మహేశ్ తో 'బిజినెస్ మేన్' అనే మరో మాస్ మసాలా చిత్రాన్ని కూడా తెరకెక్కించారు పూరి. ఆ తరువాత బాలకృష్ణ హీరోగా 'పైసా వసూల్' అనే సినిమానూ రూపొందించారు జగన్నాథ్. ఈ నేపథ్యంలోనే బాలయ్య, మహేశ్ కాంబోలో ఓ కథను రూపొందించి తెరకెక్కించే ప్రయత్నం చేశారు పూరి. ఆయన దర్శకత్వంలో నటించడానికి బాలయ్య, మహేశ్ ఇద్దరూ ఓకే చెప్పినట్టు సమాచారం. కాకపోతే, ఇద్దరు స్టార్స్ కు తగ్గ సబ్జెక్ట్ ను తయారు చేయడంలో పూరి విఫలమయ్యారు. అలా బాలయ్య, మహేశ్ కాంబో వెలుగు చూడలేకపోయింది. గతంలోనూ బాలయ్య 'ఆదిత్య 369'లో తెనాలి రామకృష్ణ పాత్రకు కమల్ హాసన్ అయితే బాగుంటుందని మేకర్స్ భావించారట. అయితే అప్పట్లో అటు కమల్ హాసన్, ఇటు బాలయ్య తమ చిత్రాలతో బిజీగా ఉండడం వల్ల డేట్స్ అడ్జెస్ట్ కాలేదు. ప్రస్తుతం రజనీకాంత్ 'జైలర్-2'లో బాలకృష్ణ ఓ కీ రోల్ లో కనిపించనున్నారని వినిపిస్తోంది. అదే నిజమైతే బాలయ్య మొదటిసారి ఓ టాప్ స్టార్ తో కలసి నటించిన మల్టీస్టారర్ ను చూడవచ్చు.






జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.

# మహేశ్ ఒక్క ట్వీట్‌తో అకౌంట్ ఫేమస్ అయిపోయింది



ప్రదీప్ రంగనాథన్ నటించిన లవ్, రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించిన చిత్రమిది. తెలుగులో 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' పేరుతో విడుదల చేస్తున్నారు. ఫిబ్రవరి 21న తమిళ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. దర్శకుడు మాట్లాడుతూ మహేశ్‌బాబుతో సినిమా తీయాలనుందన్నారు. అందుకు కారణాన్ని చెప్పారు. "2020లో నా ట్విటర్ ఖాతాకు ఎప్పుడూ లేనన్ని వ్యూస్ వచ్చాయి. ఏమైందో అర్థం కాలేదు. నేను దర్శకత్వం వహించిన 'ఓహ్ మై కడవులే' సినిమా బాగుందని మహేశ్ పోస్ట్ పెట్టారని అందుకే నా అకౌంట్ ఫేమస్ అయిందని తర్వాత తెలిసింది. ఆ ట్వీట్‌లో ఆయన నాపై ప్రశంసలు కురిపించారు. అది చాలా చిన్న సినిమా. రూ.3 కోట్లతో రూపొందించాం. మేము అడగకుండానే మహేశ్ ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టారు. ఆ తర్వాత తెలుగు దర్శకులు, నటీనటులు కూడా ఎంతోమంది దాన్ని చూసి మా టీమ్‌ను అభినందించారు. అప్పటినుంచి మహేశ్ ఒక్క ఛాన్స్ ఇస్తే అతనితో సినిమా తీయాలని అనుకుంటున్నా"అని అన్నారు. ఇంకా ఈ వేడుకలో తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలుగులో మాట్లాడి అందరిరీ ఆకట్టుకున్నారు. తెలుగు ఆడియన్స్‌కు తాను ఇచ్చే బహుమతి ఇదేనన్నారు. 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' కథను తెలుగులో వివరించారు. ఆదరిస్తున్న తెలుగు ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609